ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 30, మార్చి 2024 16 పేజీలు



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 04 : 54

సహర్
ఉ॥ 06 : 38

## ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలు త్వరితగతిన పూర్తి చేయాలి



జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్

16లో..


# వంతెన నిర్మాణానికి గ్రహణం



2 లో..

**ఎప్పుడు ప్యాచ్ వర్క్‌లేనా అంటూ ప్రజల ఆగ్రహం**

**కొత్త బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం ఎప్పుడో..?**



పాల్వంచ రూరల్, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని పునుకుల నుంచి పాయకారియానంబైలు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కేటీపీఎస్ వారి సీఎస్ఆర్ పాలసీ నిధుల నుంచి రూ.45 లక్షలు వెచ్చించి నిర్మాణ పనులు చేశారు. ఇందులో భాగంగా శిధిలావస్థలో ఉన్న కల్వర్టులు వాటిని గ్రహించి అధికారుల సూచన మేరకు రెండు కల్వర్టులు నిర్మించాలని వర్కు ఆర్డర్ ఇచ్చారు. ఇదిలా ఉండగా సదరు కాంట్రాక్టర్ మాత్రం రోడ్డు నిర్మాణం చేసి కల్వర్టులు నిర్మించకుండా వదిలేశారు. ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు బ్రిడ్జి మూలలు కొట్టుకుపోయి బ్రిడ్జిపై పెదనద రంధ్రం కూడా పడి ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిని సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు.



2 లో..

## వికృత కార్యాలకు అడ్డాగా
# ప్రకృతి వనాలు

**వనాల సంరక్షణకు చర్యలు శూన్యం**

**బూడిదలో పోసిన పన్నీరుగా లక్షల రూపాయల నిధులు**

చుంచుపల్లి, ప్రభాతవార్త: పల్లె ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతామని గొప్పలు చెప్పారు.. అలసిపోయి వచ్చేవారు... సేద తీరేందుకు అన్నారు... ప్రకృతి వనాలు పల్లె ప్రజలకు ఆరోగ్యానికి బాటలు అన్నారు... పిల్లల ఆటవిడుపుకు దోహదపడతారని లక్షలు వెచ్చించి నిర్మించారు... కానీ వాటిని సంరక్షించడం మాత్రం మరిచారు.. అందరూ కలిసి పల్లె ప్రకృతి వనాలను అడవులుగా మార్చారు... అధికారులు, సెక్రటరీలు గత సర్పంచ్‌లు నిర్లక్ష్యానికి కోట్ల రూపాయలు దాకా అయ్యాయి. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన వనాలకు భంగం కలిగింది... వనాలు నిరుపయోగంగా మారినా పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు.

# గచ్చిరోలిలో జరిగినవి ప్రభుత్వ హత్యలు

**ఆ హత్యలకు తెలంగాణ ప్రభుత్వం బాధ్యత వహించాలి**

**ఆదివాసీ యువకుల అరెస్టును ధ్రువీకరించాలి**

**సిపిఐ ( మావోయిస్టు ) అధికార ప్రతినిధి జగన్**

చర్ల, ప్రభాతవార్త : గడిచిరోలిలో జరిగిన పోలీసుల హత్యలకు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ పోలీసులే బాధ్యత వహించాలని, దుమ్ముగూడెంలో అరెస్టు చేసి మాయం చేసిన ఛత్తీస్‌ఘడ్ ఆదివాసీ యువకులను ఏం చేశారో ప్రభుత్వం జవాబు చెప్పాలని



భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ
పత్రికా ప్రకటన

2లో..

# భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించండి

**ప్రణాళికబద్ధంగా అధికారులు పనిచేయండి**

**భక్తుల రాక అంచనా మేరకు తగు ఏర్పాట్లు చేయండి**

**రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ అయ్యర్**

భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ అయ్యర్, కమీషనర్ హనుమంతరావు శుక్రవారం భద్రాచలం పర్యటనకు విచ్చేసారు. భద్రాచలం వద్దకు చేరుకున్న వీరికి భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్‌లు, భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి బ్రిడ్జి పాయింట్ వద్ద మొక్క కుండీలను బహూకరించి ఘనస్వాగతం పలికారు.



2లో..

# వంతెన నిర్మాణానికి గ్రహణం..



(మొదటి పేజీ తరువాయి..)

ఈ రోడ్డు పనులు ఎనిమిది నెలలు గడిచినా పట్టించుకున్న నాధుడే కరువయ్యారని గ్రామస్తులు అంటున్నారు.

**రెండేళ్లుగా వంతె నిర్మాణానికి గ్రహణం**

పాల్వంచ మండల పరిధిలోని బీటీ రోడ్డు నిర్మాణదానికి కేటీపీఎస్ ప్రభావిత ప్రాంతమైన పుల్లాయిగూడెం, పునుకుల గ్రామాలు సీఎస్ఆర్ పాలసీ నిధుల నుంచి అంచనా సుమారు రూ.45 లక్షలు 2022 సంవత్సరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం. సదరు కాంట్రాక్టర్ కారణంగా నెరవేరడం లేదు. ఇదే రోడ్డుపై పునుకుల, పుల్లాయిగూడెం వర్క్ ఆర్డర్‌లో రెండు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేశారు. రోడ్డుతో పాటు పుల్లాయిగూడెం రోడ్ పూర్తి చేసినప్పటికీ పుల్లాయిగూడెం - పునుకుల రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణానికి రెండేళ్లుగా గ్రహణం వీడటం లేదు. టెండర్లు వేసిన కాంట్రాక్టర్ పనులు చేయకుండానే వెళ్లిపోయారని గ్రామస్తులు అంటున్నారు. బ్రిడ్జి కింది భాగం మొత్తం వరదలకు కొట్టుకుపోయింది. రెండేళ్లుగా కాంట్రాక్టర్ బ్రిడ్జిని నిర్మించకుండానే పూర్తిస్థాయిలో బిల్లులు డ్రా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు. ఇటీవలే బ్రిడ్జికి ఇరువైపులా యాష్ బ్రిక్స్ అమర్చి మరమ్మతులు చేసే విధంగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. సదరు కాంట్రాక్టర్ చేసే ఊపనిలో అధికారుల పర్యవేక్షణ కరువైందని గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు. ఈ బ్రిడ్జి పనులను పూర్తిస్థాయిలో చేయకపోతే వరదల సమయంలో పూర్తిగా బ్రిడ్జి కూలిపోయి భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

**అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఏజెన్సీ ప్రజలు**

రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో అధికారులు ఎటెళ్లిపోయినట్లు... అసలు అధికారులు ఉన్నారా..? లేరా..? ఉంటే పనులు జరుగుతున్న సమయంలో ఎందుకు దగ్గరుండి పనులు చేయించలేదు... పాత వంతెనలపైనే రోడ్డు వేస్తుంటే అధికారులు మొద్దునిద్రలో ఉన్నారా.. లేక అధికారులకు ముడుపులు ఇవ్వడంతో వారు కూడా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించి ఉంటారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎందుకంటే ఆ మార్గంలో ఉన్న రెండు పాత కల్వర్టులు నిర్మాణం చేయాలని చెప్పినా సదరు కాంట్రాక్టర్ పట్టించుకోకుండా రోడ్డు వేసేశాడు. అయితే పనులు పూర్తి అయిన తర్వాత బిల్లులు చేయాల్సిన అధికారులు అసలు రోడ్డు నాణ్యతా ప్రమాణాలు పాటించి వేశారా లేదా అని కూడా క్వాలిటీ చెక్ చేయకుండా ఎలా బిల్లులు చేసి ఉంటారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం కాంట్రాక్టర్ తప్పిదం మాత్రమే కాదని, అధికారులకు కూడా ఇందులో భాగస్వామ్యం ఉందని, అసలు ఎవరైనా రోడ్డును చూస్తారు కానీ కల్వర్టును ఎవరు చూస్తారనుకున్నారో ఏమో కానీ భారీ వరదలకు రోడ్డు మధ్యలో రంధ్రం



ఏర్పడటంతో అసలు విషయం బయటపడింది. జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు సదరు కాంట్రాక్టర్ లైసెన్సును రద్దు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం : అనీల్, పంచాయతీరాజ్ ఏఈ, పాల్వంచ**

మండలంలోని పుల్లాయిగూడెం - పునుకుల గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి అవసాన దశకు చేరుకుంది. ఈ విషయంపై గ్రామస్తులతో మాట్లాడాను. బ్రిడ్జి నిర్మాణానికి సుమారు రూ.4 కోట్ల వరకు ఖర్చు అవుతుంది. కాంట్రాక్టర్ వద్ద మిగిలిన డబ్బులతో బ్రిడ్జికి ప్యాచ్ వర్కు జరుగుతోంది. అయితే ప్రస్తుతం బ్రిడ్జి బాగానే ఉంది. అయితే బ్రిడ్జి నిర్మాణంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం.



# గచ్చిరోలిలో జరిగినవి ప్రభుత్వ హత్యలు

(మొదటి పేజీ తరువాయి..)

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పేరుతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ బీజేపీతో చేతులు కలిపి విప్లవ ప్రతిఘాతుక కగార్ (అంతిమ దశ) ఆపరేషన్స్ కొనసాగిస్తున్నాయని, ప్రజలపై, ప్రజాస్వామిక వాదులపై దాడులు చేయడానికి పూనుకున్నాయని, మావోయిస్టు పార్టీ నిర్మూలనకు నిర్ణయాత్మక యుద్ధాన్ని ప్రకటించాయని లేఖలో పేర్కొన్నారు. అందులో భాగంగానే మార్చి 19వ తేదీన మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లా అహిరి తాలూకాలో కొల్లమర్క అటవీ ప్రాంతంలో రేపన్‌పల్లి గ్రామం వద్ద జరిగిన ఎన్‌కౌంటర్ పేరుతో మా కామ్రేడ్స్ కా.మంగు, కా.వర్గేష్, కా.రాజు, కా.బుద్రాంలను హత్య చేశారని పేర్కొన్నారు. వాస్తవానికి గడిచిరోలిలో జరిగిన ఆ బూటకపు ఎన్‌కౌంటర్ ఘటన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పోలీసుల ద్వారా జరిపిందని ఆరోపించారు. అదేవిధంగా మార్చి 8వ తేదీన ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, ఊసూర్ బ్లాక్ తుమ్మిరెల్లి గ్రామానికి చెందిన మాదేవ్, మడ్కాల్ అనే ఇద్దరు ఆదివాసీ యువకులను దుమ్ముగూడెం పోలీసులు అరెస్టు చేసి మాయం చేశారని, తమ పిల్లల కోసం 25 రోజులుగా వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పోలీసు స్టేషన్‌ల చుట్టూ తిరుగుతున్నారని, కానీ వారు ఎక్కడ ఉన్నారో ఇప్పటికీ చెప్పడం లేదని, మేము అరెస్టు చేయలేదని బుకాయిస్తున్నారని పేర్కొన్నారు. ఛత్తీస్‌ఘడ్ నుంచి మిర్చి కోతలకు వెళ్తున్న ఆదివాసీలను మావోయిస్టుల నెపంతో వేధిస్తున్నారని, వారి మాకాంల వద్దకు వెళ్ళి అరెస్టు చేసి తీసుకెళ్ళి లాకప్‌లో వేసి చిత్రహింసలకు గురి చేస్తున్నారని, ఇటీవల చర్ల పోలీసులు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా నేండ్ర గ్రామస్తులు ఐదుగురిని పట్టుకుని అందులో ముగ్గురు యువకులను వేధించి పోలీసులు మమ్మల్ని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదనే పత్రాన్ని రాయించుకుని పంపారని ఆరోపించారు. మాయం కాబడిన ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర యువకుల వివరాలను బహిరంగంగా ప్రకటించాలని, వారిని మాయం చేసిన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ లేఖ ద్వారా డిమాండ్ చేశారు.

# వికృత కార్యాలకు అడ్డాగా ప్రకృతి వనాలు





(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నతాధికారులేమో నిద్రావస్థలను వీడరాయే.. మరి ప్రజల ధనం వృదా కాకుండా చూసేది ఎవరు, ఆలనా పాలనా లేకుండా అస్తవ్యస్తంగా మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలు ఉండగా ఈ పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. పల్లె ప్రజలకు ఉపయోగపడతాయి అనుకున్న ఈ వనాలు ఇప్పుడు నిరుపయోగంగా మారడమే కాకుండా అడవులను తలపిస్తున్నాయి. సెక్రటరీలు ఉన్నతాధికారులు వాటి ఆలనా పాలనా చూడకపోవడంతో చెత్తాచెదారం పెరిగి దర్శనమిస్తున్నాయి. వాచర్లు లేకపోవడంతో పశువులకు ఆవాసాలుగా మారాయి. అలా ప్రకృతి వనాలు ఆహ్లాదం, ఆరోగ్యం, పిల్లల ఆటవిడుపు కోసం అని చెప్పి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలను పట్టించుకోకపోవడం శోచనీయం. అధికారులు సైతం ఈ వనాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం పల్లె ప్రకృతి వనాలు మందు బాబులకు, విట్టలకు ప్రధాన అడ్డాలుగా మారాయి. ఈ వనంలో చూసిన మందు సీసీలు, గ్లాసులు, కుప్పలు తిప్పలుగా దర్శనమిస్తున్నాయి. పట్టించుకునే నాధుడే లేకపోయాడు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వనాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని పల్లె ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించండి

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వద్దకు చేరుకుని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా బలిపీఠం వద్ద, గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీతాయారమ్మ వారిని, శ్రీఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి క్షేత్ర ప్రాశస్త్యాన్ని వివరించారు. పట్టు వస్త్రాలను అందజేసి తీర్థప్రసాదాలు అందించారు. దర్శనానికి ముందుగా బ్రిడ్జిపాయింట్ పక్కన భక్తుల సౌకర్యార్థం నిర్మాణం చేపట్టే టూరిజంకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి భక్తులకు సరిపడేలా వసతి సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించే విధంగా నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని, భక్తుల రాక అంచనా వేసి తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం జరిగే మిథిలా స్టేడియంను సందర్శించారు. స్వామి వారి కళ్యాణం తిలకించే వీవీపీలకు భక్తులకు కలగజేసే ఏర్పాట్ల గురించి దేవస్థానం ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవస్థానంలోని లడ్డూల తయారీ కేంద్రం, దేవస్థానం ప్రాంగణంలోని పరిసరాలను పరిశీలించి భక్తులకు అనుకూలంగా దర్శనం చేసుకునేలా రోప్, మ్యాట్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు

**ఖమ్మంకల్చరల్, మార్చి29, ప్రభాతవార్త:**

రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందును ముస్లిం సోదరులు సుమారు రెండు వేల మందికి బిఆర్ఎస్ యువజన రాష్ట్ర విభాగ నాయకులు తూముల అభిలాషరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇవ్వడం జరిగింది. శుక్రవారం రాత్రి గట్టయ్యసెంటర్‌లోని హీరో కిడ్స్ స్కూల్ నందు ముస్లిం సోదరులకు పరస్పర ఆలింగనం చేసుకొని రంజాన్ పవిత్రతను చాటుకున్నారు. ఈ ఇఫ్తార్‌ను గత 12 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.



# సత్తుపల్లిలో దొంగల హల్ .. చల్

### ఒకే రోజు మూడు చోట్ల చోరీ

**రూ. 20 వేల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు**

సత్తుపల్లి, మార్చి 29, (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన సత్తుపల్లిలో గురువారం రాత్రి దొంగలు ఒకే రోజు మూడు చోట్ల దొంగతనాలకు పాల్పడి ప్రజలను మరియు



వ్యాపారస్థులను సైతం హడలెత్తించారు. సత్తుపల్లి పట్టణంలోని వేంసూరు రోడ్డులోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్) సంఘం కార్యాలయం, ఇదే కాంప్లెక్స్ లో రాయల్ ఇన్ ఫీల్డ్ బుల్లెట్ షోరూం, వీటికి ఎ దురుగా ఉన్న అన్నపూర్ణ హోటల్లో గురువారం రాత్రి సుమారు 2 నుండి 3 గంటల ప్రాంతంలో కిటికీల్లో నుండి చొరబడి లోనికి ప్రవేశించి అన్నపూర్ణ హోటల్లో రూ. 9500 క్యాష్ మరియు సీసీ కెమెరాలు, హార్డ్ డిస్క్ లకు సంబంధించిన మెటీరియల్ ను ధ్వంసం చేసినట్లు హోటల్ యజమాని సురేష్ బాబు



తెలిపారు. బుల్లెట్ షోరూంలో కిటికీలు పగలగొట్టి షోరూంలోకి ప్రవేశించి రూ. 7,500 నగదుతో పాటు షోరూంలోని సిసి కెమెరాలకు సంబంధించిన హార్డ్ డిస్క్ లు, షోరూం ఫర్నీచర్ ను కొంత ధ్వంసం చేసినట్లు యజమాని తెలిపారు. సొసైటీ కార్యాలయంలో సైతం వెనుక భాగంలో ఉన్న కిటికీలను పగలగొట్టి లోనికి ప్రవేశించి కార్యాలయంలో ఉన్న బీరువాను పగలగొట్టి అందులో క్యాష్ ఏమి లేకపోయేసరికి అందులో ఉన్న రికార్డులను చిందర వందర చేయడంతోపాటు మార్చి నెలాఖరు కావడంతో రైతుల వద్ద డబ్బును కలెక్షన్ చేసి ఉంటారనే ఉద్దేశంతో క్యాష్ బోర్డులుకూడా బయటకు తీసి చిందర వందర చేశారని చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య తెలిపారు. కార్యాలయంలోని బీరువాను, డెస్క్ లను డ్యామేజ్ చేసిన వివరాలతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఒకే రోజు మూడు ప్రాంతాల్లో దొంగతనాలు జరగడంతో సత్తుపల్లి పట్టణంలోని వ్యాపారస్థులతో పాటు వివిధ వర్గాలకు చెందిన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ దొంగ తనాలు ఇటీవల కాలంలో పట్టణంలో పలు చోట్ల జ రుగుతుండటంతో పోలీసులకు దొంగలను పట్టుకోవడం సవాల్ గా మారింది. పట్టణంలో



జరిగిన దొంగతనాల విషయం హోటల్ యజమాని, మరియు బుల్లెట్ షోరూం యజమాని, సొసైటీ కార్యాలయం చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్యల ఫిర్యాదు మేరకు దొంగతనాలు జరిగిన ప్రదేశాలను గురువారం సిఐ టి. కిరణ్ తన సిబ్బందితో పరిశీలించారు. అనంతరం దొంగతనాలు జరిగిన తీరు పోయిన వస్తువులు, బీరువాలు, ఫర్నీచర్ ను సీఐ పరిశీలించారు. అనంతరం బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ కిరణ్ తెలిపారు.

# అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద గట్టి భద్రత

**ప్రతి చెక్ పోస్టు వద్ద కేంద్ర బలగాల నిఘా**

**ప్రభాత వార్తతో ఏసిపి రఘు**

సత్తుపల్లి, మార్చి 29, (ప్రభాతవార్త):

సత్తుపల్లి నియోజకవర్గం ఆంధ్రా సరిహద్దులో ఉండటం వల్ల రెండు రాష్ట్రాల సరిహద్దులో పోలీసు చెక్ పోస్టులను ఏర్పాటుచేసి తనిఖీలను ముమ్మరంగా చేపట్టినట్లు కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు అన్నారు. శుక్రవారం ప్రభాత వార్తతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు మరియు కొన్ని రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ రాజీవ్ కుమార్ షెడ్యూల్ ప్రకటించడంతో పోలీసులు ఎన్నికల నియామవళిని పకడ్బందీగా అమలు చేసే ప్రయత్నంలో నిమఘ్నమయ్యారు. దీనిలో భాగంగా మే 13న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభ ఎన్నికలు మరియు పార్లమెంట్ జమిలి ఎన్నికలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు మే 13వ తేదీఎన్నికలు నిర్వహించనున్నట్లు కమిషన్ ప్రకటించడంతో ఆంధ్రా సరిహద్దు రాష్ట్రాలైనటువంటి సత్తుపల్లి డివిజన్ లో ఐదు పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు



చేయడం జరిగిందని ఏసిపి రఘు తెలిపారు. ఈ చెక్ పోస్టులు సత్తుపల్లి మండలంలో గంగారం కూడలి వద్ద , మేడిశెట్టి వారి పాలెం, వెంకటాపురం, వేంసూరు, పెనుబల్లి మండలంలో ముత్తగూడెం (ముగ్గ వెంకటాపురం), ఏన్కూరుతో ఐదు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందిన, ఒక్కొక్క చెక్ పోస్టు వద్ద ఆయుధాలుగల నలుగురు కేంద్ర బలగాలు బృంధం, వీరితో పాటు రెవెన్యూ, ఇతర శాఖలకు చెందిన మరో నలుగురు అధికారులు 24 గంటలు సరిహద్దులో చెక్ పోస్టుల వద్ద నిఘా ముమ్మరం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం మూలంగా ఓటర్లకు నగదు మరియు మద్యం, చీరలు, ఇతర రకాల వస్తువులు ఎర వేయడానికి అనుమతి లేకుండా సరఫరా చేస్తున్నటువంటి వాహనాలపై గట్టి నిఘా పెట్టి తీసుకెళ్లే సరుకును మరియు వాహనాలను సైతం స్వాధీనం చేసుకొని అట్టి వాహనాలను సైతం సీజ్ చేయడం జరుగుతుందని ఏసిపి రఘు తెలిపారు. సరిహద్దులో ఉన్న ఈ చెక్ పోస్టులో అటు ఆంధ్రా నుండి, ఇటు తెలంగాణకు రావడం కానీ, ఇటు తెలంగాణ నుండి అటు ఆంధ్రా వైపుకు వెళ్లడం కానీ అనుమతులు లేకుండా నగదు, మద్యం, ఇతర రకాల వస్తువులు స్వాధీనం చేసుకొని అట్టి వారిపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఏసిపి తెలిపారు. ఇప్పటికే ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లా, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల పోలీస్ ఉన్నతాధికారులు మరియు క్రింది స్థాయి సిబ్బందితో నిఘా ముమ్మరం చేయడానికి మరియు సరిహద్దుల పోలీస్ అధికారులు సహాయ సహకారాలతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏసిపి రఘు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

గుండాల ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మాట్లాడుతూ.. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో దళారులను ధాన్యాన్ని అమ్మి రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వం మద్దతు ధర కల్పించి పీఏసీఎస్, ఐకేపీ సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆరుకాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి, భూగర్భ జలాలు అడుగంటి, నీటి ఎద్దడితో కొంత భాగం పంటలు ఎండిపోయాయని, దానికి తోడు వరి కోతలు ప్రారంభమైనా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులు రంగంలోకి దిగి కేవలం రూ.1900లకే క్వింటాలు ధర చొప్పున తరుగు, హమాలి, కమిషన్ పేరుతో, దాదాపు రూ.400 తగ్గించి రైతుల వద్ద కొనుగోళ్ళు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులు అకాల వర్షాలు పడితే మరింత నష్టం కలిగిస్తాయి భయంతో దళారులకు తక్కువ ధరకే అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుండాల లో వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గన్ని బ్యాగులు, లారీల కొరత లేకుండా, మిల్లు యాజమానుల నుండి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేరాలు-దారుణాలు

# రంగస్థల నటుడు, మూవీ, టీవీ ఆర్టిస్ట్ దూడిపాల వీరభద్రం మృతి

**మృతదేహాన్ని ఖమ్మం మమత మెడికల్ కాలేజీకి డొనేట్**

మధిరరూరల్, మార్చి 29, (ప్రభాతవార్త):



రంగస్థల నటుడు, ఎన్నో సినిమాలు, టీవీ సీరియల్స్ లో అద్భుతంగా నటించినటువంటి వ్యక్తి దూడిపాల వీరభద్రం మృతి తెలంగాణ మూవీ, టీవీ డిజిటల్ ఆర్టిస్టు యూనియన్ కు తీరని లోటని ఆయూనియన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్ పేర్కొన్నారు. మధిర ప్రాంతానికి చెందిన వ్యక్తి కొన్నివందల స్టేజీలపై అద్భుతమైన నాటకాలను ప్రదర్శిస్తూ అదేవిధంగా ఆర్టీసీలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ కళారంగంపై మక్కువతో సినీ ఇండస్ట్రీలో ఆర్టిస్ట్ గా ఎదగాలనే తపనతో వీరభద్రం హైదరాబాద్ కు వచ్చారని తెలిపారు. ఎన్నో సినిమాలు, టీవీ సీరియల్స్ లో నటిస్తూ ఎంతోమందికి వేషాలు ఇప్పించుకుంటూ సహాయ సహకారాలు అందించేవాడని, అదేకాక తెలంగాణ మూవీ, టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఫౌండర్ గా ఉంటూ యూనియన్ అభివృద్ధికి ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని కొనియాడారు. అదేవిధంగా మా అసోసియేషన్ లో కూడా మెంబర్ షిప్ కలిగినటువంటి వ్యక్తి వీరభద్రం ఏ క్యారెక్టర్ నైనా అలవోకగా నటిస్తూ సినీ ఇండస్ట్రీలోమంచి గుర్తింపు వచ్చే సమయంలో అనారోగ్యానికి గురై మృతిచెందడం బాధాకరమన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం తన మరణానంతరం తన మృతదేహాన్ని మమత మెడికల్ కాలేజీకి డొనేట్ చేయడం నిజంగా ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో 1300మంది సభ్యులున్నారని ప్రతి ఒక్కరికి పరిచయం ఉన్న వ్యక్తి వీరభద్రమని పేర్కొన్నారు. వీరభద్రం కుటుంబసభ్యులను ఫోన్లో పలువురు సినీనటులు, ఆర్టిస్టులు యూనియన్ గౌరవాధ్యక్షుడు 30ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్, యూనియన్ ఆల్ కమిటీ చైర్మన్ నంబూరి రాము, యూనియన్ ప్రెసిడెంట్, వైస్ప్రెసిడెంట్లు రాజశేఖర్, పద్మరేఖ, జనరల్ సెక్రటరీ నూకరాజు, కోశాధికారి ప్రసాద్, రజిని, శ్రీకళ, రామ్మోహన్, కేపీరెడ్డి, గోంగూర శ్రీనివాసరావు, పలువురు ఆర్టిస్టులు, సీనియర్ సభ్యులు తదితరులు పరామర్శించి సానుభూతి, సంతాపం తెలిపారు.

# నడిరోడ్డుపై చేతులు కోసుకొని వ్యక్తి ఆత్మహత్య ప్రయత్నం



వైరా,మార్చి29,(ప్రభాతవార్త):

వైరా బస్టాండ్ సమీపంలో ఓ వ్యక్తి నడిరోడ్డు పైన చేతులు కోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న సంఘటన జరిగింది. వైరా మున్సిపాలిటీ పరిధిలో బ్రాహ్మణపల్లికి చెందిన లాల్ మహ్మద్ అనే వ్యక్తి చేతులు కోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. చుట్టుప్రక్కల ఉన్న స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనం ద్వారా హాస్పిటల్ కి తరలించారు. అనంతరం సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై వంశీకృష్ణ, సిబ్బంది వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ మట్టి రవాణా వాహనం పట్టివేత

రఘునాథపాలెం, మార్చి29, (ప్రభాతవార్త):-



అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న టిప్పర్ వాహనాన్ని పట్టుకొని స్వాధీనం చేసిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం రేగుల చలక గ్రామానికి చెందిన లారీ యజమాని నున్నా హరీష్, అక్రమ మట్టి రవాణాకు ప్రోత్సహించిన వి.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన బాణోత్ ఉపేందర్లు మట్టి త్రవ్వే ప్రదేశంలో వాహనంలో తరలిస్తుండగా అజ్ఞాత వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. టిప్పర్ నెంబర్ టిఎస్04యుడి5304 వాహనాన్ని లారీ డ్రైవర్ అప్పుల వెంకటేశ్వర్లుగా గుర్తించి సదరు వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.




# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*





తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాచలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తాళ్ళూరి రాఘవయ్య నివాసం ముందు పార్టీ జెండా ఎగురవేసి నాయకులు ఘనంగా ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కొడాలి శ్రీనివాస్ మాట్లాడుతూ .. ఎన్టీఆర్ 1982 మార్చి 29న కూడు గూడు నీడ అనే నినాదంతో పార్టీ స్థాపించడం జరిగిందని, పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఆనాడు రూ.2కే కిలో బియ్యం, పక్కా ఇల్లు, రైతులకు ఉచిత కరెంటు, అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని, ముఖ్యంగా తెలంగాణలో ప్రజలకు పట్టి పీడిస్తున్న పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండలీకరణం తీసుకుని వచ్చిన ఘనత ఎన్టీఆర్‌దని, ముఖ్యంగా మహిళలకు ఆస్తిలో సగభాగం, అలాగే దేశంలోనే మొట్టమొదటి సారిగా మహిళలకు యూనివర్సిటీ స్థాపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుంచాల రామారం, అబ్బినేని శ్రీనివాస్, కంభంపాటి సురేష్‌కుమార్, తాళ్లూరి చిట్టిబాబు, ప్రకాష్‌రావు, రేపాక రాంబాబు, నూతలపాటి దాసయ్య, పోటు వెంకటేశ్వరరావు, అచ్యుతరావు, రామకృష్ణ, మహిళలు, తాళూరి అనసూయ, కోనేరు గౌతమి, సీత, మణి, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ భద్రాచలం సేవాదళ్ ఏ బ్లాక్ అధ్యక్షుడిగా గర్నేపల్లి అశోక్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ కాంగ్రేస్ పార్టీ భద్రాచలం సేవాదళ్ ఏ బ్లాక్ అధ్యక్షుడిగా గర్నేపల్లి అశోక్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంబంధించిన నియామక ప్రతాన్ని శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ .. సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడుమూరు కోటేశ్వరరావు, పదవి రావడానికి కృషి చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే, ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ డివిజన్ మైనార్టీ అధ్యక్షుడిగా ఆరిఫ్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం పట్టణ మైనార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అధిష్ఠానం ప్రతి పిలుపుకు పార్టీ కార్యక్రమాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని గుర్తించి భద్రాచలం పట్టణ మైనార్టీ అధ్యక్షుడిగా ఉన్న ఆరిఫ్‌ను భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని శుక్రవారం పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లభిస్తుందని, దానికి ఉదాహరణ నేనే అని, నాకు పట్టణ అధ్యక్షుడి నుంచి నియోజకవర్గ అధ్యక్షుడిగా మరింత పెద్ద బాధ్యతలు ఇచ్చారని, నాకు ఇచ్చినటువంటి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, రాబోయే ఎన్నికల్లో నిరంతరం శ్రమిస్తానని‌అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి గెలుపుకు సాయశక్తులా కృషి చేస్తానన్నారు. అనంతరం పార్టీ అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కోటేష్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అజీమ్, కే.వీ.మహమ్మద్ జిందా, ఉస్మాన్, మస్తాన్, హసీనా, వసీమా, నీరజ్, బసవయ్య, పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలం పర్ణశాల పంచాయతీ పరిధిలో ఉన్న సీతానగరం గ్రామంలో గత రెండు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన పేద వృద్ధ దంపతులకు ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ శుక్రవారం ఆ దంపతులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, బియ్యాన్ని పంపిణీ చేశారు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన విషయం పెయల వినయ్‌కుమార్ ద్వారా తెలిసిందని, మానవతా దృక్పథంతో ఈ వృద్ధ దంపతులను తన వంతు సహాయంగా నిత్యావసర సరుకులు, బియ్యం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్వం కోల్పోయిన ఈ కుటుంబానికి దాతలు ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, జీ.రంజిత్, ఎం.సదానందం, బీ.రవి, డీ.చందర్, కొప్పుల నారాయణ, ఈటె వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చుట్టుల గల వీధుల్లోని, గ్రామాల్లోని చర్చిలను ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యేసుక్రీస్తును ప్రపంచ వ్యాప్తంగా 90 శాతం మంది ప్రజలు ఆరాదిస్తున్న దేవుడని సిలువలో ప్రేమను గూర్చి ప్రపంచానికి బోధించారని పాస్టర్‌లు పేర్కొన్నారు. చర్చిలలో పాస్టర్‌లు గుడ్ ఫ్రైడే వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. ఉపవాస దీక్షలను ఆచరించి, జాగరణ చేశారు. పేదలకు ధానాలు చేశారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

## రామాలయానికి వీల్‌చైర్ వితరణ చేసిన హోప్ స్టెప్స్ ఫౌండేషన్

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు వచ్చే వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన హోప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్‌చైర్‌ను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్, సిలువేరు హరీష్, కుర్రే శ్రీనివాస్, చెరుకుపల్లి రమేష్, అడ్వకేట్ విజ్జగిరి రవితేజ, దేవస్థాన క్యాంపు అధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు మార్గంలో నడిచిన వారికి రక్షణ కలుగుతుంది

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



ఏసుక్రీస్తు చూపిన మార్గం ద్వారా ప్రజలకు రక్షణ కలుగుతుందని పాస్టర్ నాగరాజు అన్నారు. శుభ శుక్రవారం సందర్భంగా సోంపల్లి గ్రామంలోని బేతేలు ప్రార్థన మందిరంలో వాక్యాన్ని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు సిలువలో వేలాడుతూ పలికిన ఏడు మాటల గురించి వివరించారు. సిలువలో వేలాడుతూ ఎన్నో శ్రమలకు అనుభవిస్తూ వచ్చారని బోధించారు. మానవజాతికి విమోచన, విడుదల కలుగుటకై సర్వ మానవాళి కొరకు ప్రాణం పెట్టారు. ఆయన మనసులను పరలోక రాజ్యం చేర్చాలని ఆయన రక్తాన్ని మానవుల పాపముల కొరకు కలవరి సిలువలో చిందించారని తెలిపారు. ఆయన గొప్ప దేవుడని, సర్వశక్తిమంతుడని తెలుసుకొని ఏసుప్రభు దగ్గరికి వచ్చిన వారికి వచ్చిన వారికి రక్షణ కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవకులు పండగ జోసెఫ్ రాజ్, బర వెంకటరత్నం, సంఘసులు పండగ రాములు, పండగ రాంబాబు, గోపోజ్ ప్రేమ్‌కుమార్, పండగల లక్ష్మయ్య, పొందు సాయిబు, గోపోజ్ దేవమణి, పండగ జ్యోతి, పెంకె ప్రేమలత, బర్ల వినీత, పొందు రమాదేవి, పండగ ప్రత్యూష, పండగ మేరీ రాణి, పండగ సుశీల, అరవ సునీత, పండగ స్వరూప, బర్ల అనుసూర్య, బర్ల వజ్రం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రజలకు వస్తున్న అనారోగ్య సమస్యలపై ప్రభుత్వమే సర్వే నిర్వహించాలి

*చర్ల ప్రభాతవార్త:*



చర్ల మండలంలోని గ్రామాలలో ప్రజలకు అనారోగ్య సమస్యలు విష జ్వరాలు, కిడ్నీ సమస్యలు, రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం లాంటి జబ్బులతో ప్రజలు మంచాన పడుతున్నారని, ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయి, దేని ద్వారా వస్తున్నాయి అనేది ప్రభుత్వం సర్వే చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముసలి సతీష్ అధికారులను కోరారు. ఈ ఏజెన్సీలో గిరిజనులు ఎక్కువ మంది నివసిస్తున్నారని, అనారోగ్యాలకు గురవుతు న్నారని, వారి పట్ల జాలి దయ గుణం లేకుండా అధికారులు వ్యవహరి స్తున్నారని ఆయన తెలియజేశారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు గ్రామాలలో సర్వే చేసి అనారోగ్య సమస్యలకు కారణాలయింతో తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించక పోతే ప్రగతిశీల యువజన సంఘం పిఓఎల్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు చేయవలసి వస్తుందని తెలియజేశారు. పివైఎల్ మండల నాయకులు శంకర్, పెద్దిరాజు వంశీ, నరసింహ, పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





మధిరరూరల్, మార్చి 29, ప్రభాతవార్త: గిరిజన, హరిజన, బడుగు బలహీన వెనుకబడిన వర్గాల పేదరికాన్ని పారద్రోలి వారి సంక్షేమమే ధ్యేయంగా స్వర్గీయ ఎన్టీఆర్ 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామ నాథం ఉద్ఘాటించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణ అధ్యక్షుడు మల్లాది హన్మంతరావు అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బ్రిటీష్ కాలం నాటి, ఫ్యూడల్ వ్యవస్థకు చిహ్నంగా మారిన పటేల్ పట్వారీ వ్యవస్థ సమూలంగా రద్దు(కూడు, గుడ్డ, నీడ), రెండురూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కాగృహాలు వంటి పథకాలు అమలుచేసి ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. పార్టీ స్థాపించి 42సంవత్సరాలైనా ధృఢ సంకల్పంతో పనిచేస్తున్న కార్యకర్తల బలంతో పార్టీ మరింతగా పురోభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పార్టీని వీడకుండా కృషిచేస్తున్న కార్యకర్తలకు పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్‌బాబు, వేమూరి సునీల్, మండల అధ్యక్షుడు మార్నేడి పుల్లారావు, నాయకులు మేడేపల్లి రాణి, వంకాయలపాటి నాగేశ్వరరావు, మేడా వెంకటేశ్వరరావు, యలమంచిలి శివ, వాసిరెడ్డి ఉపేంద్ర, దేవభక్తిని వెంకట్, వేల్పుల కొండ, బోనాల ప్రసాద్, గద్దం మల్లికార్జునరావు, చెరుకూరి నాగేశ్వరరావు, వీరపల్లి కోటేశ్వరరావు, గట్టిగుండె భరత్ పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

మధిరరూరల్, మార్చి 29, ప్రభాతవార్త: మధిర పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అద్భుత బాలయేసు దేవాలయం ఆధ్వర్యంలో మధిర పట్టణంలో పాదర్ ఏ.శాంతికుమార్ శిలువ మార్గాన్ని ప్రార్థన చేసి ప్రారంభించారు. ఏసు ప్రభువు పాపుల కొరకు ప్రాణం ఇచ్చారని, పాప క్షమాపణ దొరుకుతుందన్నారు. క్రైస్తవులు దయా, కరుణ, జాలి, క్షమాగుణం, తోటి వారి పట్ల ప్రేమను కలిగి ఉండాలని ఉద్ఘాటించారు. అనంతరం మధిర పట్టణలో శిలువ మోస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాదర్ తుడుం విజయ్ శాంతి సందేశాన్ని ఇచ్చారు.

అలాగే మండల పరిధిలోని దెశినేనిపాలెం గ్రామంలో బయ్యారం విచారణ గురువు పాదర్ ప్రేమ్‌సాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు పొందిన శ్రమలను గుర్తి తెలియజేస్తూ గ్రామ పురవీధుల్లో శిలువను మోస్తూ శిలువ మార్గం నిర్వహించారు. ఏసు క్రీస్తూ శ్రమలను తెలియజేస్తూ క్రీస్తూని ఆరాధిస్తూ ప్రార్థనలు చేశారు. ప్రజలందరూ ఏసుక్రీస్తూ మార్గంలో నడుస్తూ సాటి వారి పట్ల ప్రేమ, గౌరవంతో ఉండాలని, శాంతి సమాధానంతో ఏసుప్రేమలో జీవించాలని ప్రార్థించారు. ఈ





మరణం ప్రజల పాప విమోచనకు కారణమైన మరణం అందువలన ఈ శుక్రవారాన్ని శుభదాయకమని క్రైస్తవులు నమ్ముతారన్నారు. కార్యక్రమంలో సంఘ కాపరి చిలకబత్తిని కిరణ్, దీక్షాపరులు, సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.

## విశ్వమానవాళికి శాంతిమార్గం చూపిన ఏసుక్రీస్తు



కొత్తగూడెం, మార్చి 29 - ప్రభాతవార్త: విశ్వమానవాళికి శాంతి మార్గం చూపిన ఏసుక్రీస్తు ప్రపంచానికే ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో ప్రతీ ఒకనకరూ నడుచుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. శుభ శుక్రవారాన్ని పురస్కరించుకొని పట్టణ, పరిసర మండలాల్లోని చర్చీలను సందర్శించి క్రైస్తవ సోదరులకు శుభాకాక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్‌రావు, పరమేష్, హరీస్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



కొత్తగూడెం, మార్చి 29 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఎలాంటి పాపం ఎరుగని క్రీస్తు





తన రక్తాన్ని చిందించి మానవాళిని పాపం నుంచి విముక్తులను చేసేందుకు శిలువ ఎక్కిన రోజుగా భావించి క్రైస్తవులు శుభశుక్రవారం జరిపారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి స్తుతిగీతాలతో ఆరాధించారు.

## ముస్లీం యూత్ కమిటీ ఎన్నిక



వైరా,మార్చి29,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలోని హజరత్ అలి ఇస్నేతాలిబ్ మసీదులో శుక్రవారం ముస్లీం యూత్ కమిటీ ఎన్నికపై యువకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు ఆర్థిక సాయం, ఖబరస్తాన్‌లో పెరిగిన మొక్కలను తొలగించి అభివృద్ధి చేయు విషయాలతో పాటు తదితర అంశాలను చర్చించారు. అనంతరం ముస్లీం యూత్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. వైరా మున్సిపాల్ యూత్ అధ్యక్షుడిగా షేక్ మొహమ్మద్ రిజ్వాన్, ఉపాధ్యక్షుడిగా షేక్ ఖలీల్, గౌరవ ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ రహీం, ఖురేషి, కార్యదర్శిగా పఠాన్ యాకూబ్‌జాని, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలుగా షేక్ సలీం, షేక్ నయీంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో ఉన్న యూత్ సభ్యుల ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఆ వార్డుల్లో వారు చేయాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో యువకులందరూ ఏకతాటిపై నిలబడి ముస్లీం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్‌లోకి బోయినపల్లి

వైరా,మార్చి29,ప్రభాతవార్త: నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ బోయినపల్లి కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న బోయినపల్లి కృష్ణమూరినత శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపదాస్ మున్షి ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్‌రావు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాతృ సంస్థలో చేరినందుకు సంతోషంగా ఉందని కృష్ణమూర్తి తెలిపారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలగకుండా పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని ఆయన అన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకి ఘన స్వాగతం



బోనకల్, మార్చి 29, ప్రభాతవార్త: జాతీయ జనతా పార్టీ (బిజెపి) జనసేన, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) నాయకులు, కార్యకర్తలు ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌కు బోనకల్‌లో శుక్రవారం ఘనస్వాగతం పలికారు. బోనకల్‌లో సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బైక్ ర్యాలీతో రామాపురం చేరుకుని మండల బిజెపి మండల నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. వచ్చే లోకసభ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం గట్టిగా కృషి చేయాలని నాయకులను, కార్యకర్తలను నిర్దేశించారు. అనంతరం వివిధ పార్టీల నుంచి బిజెపిలో చేరిన నాయకులను వినోద్‌రావు పార్టీ కండువా కప్పి స్వాగతించారు. బిజెపిలో చేరిన వారిలో బిఆర్ఎస్ రామాపురం గ్రామశాఖ అధ్యక్షులు దుగ్గిపోయిన రామారావు, మాజీ వార్డు సభ్యులు కమల, ఒకటో వార్డు సభ్యులు కాశిబోయిన అనూష రమేష్, సిపిఐ గ్రామ అధ్యక్షులు గార్లపాటి ప్రభుదాస్, నాలుగో వార్డు సభ్యులు కాశబోయిన బాబు ధనలక్ష్మి, సిపిఎం గ్రామ యూత్ అధ్యక్షులు మేకల రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు దుగ్గిపోయిన రామకృష్ణ, పగడల విగ్నేష్, కొమ్మినేని సైదేశ్వరరావు, చింతల గోపిచంద్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వరరావు, జిల్లా అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, మంద సరస్వతి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయరాజు, జిల్లా అధ్యక్షులు కోటపర్తి సుదర్శన్, దళిత మోర్చా నాయకులు తళ్లూరి సురేష్, బోనకల్ మండలాధ్యక్షులు అప్పారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, చిలువేరు సాంబశివరావు, యువ మోర్చా నాయకులు, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు జనసేన నేతలు డేవిడ్, అనిల్ పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
### బిజెపి నాయకుల సమీక్షా సమావేశంలో తాండ్ర



చింతకాని, మార్చి 29, ప్రభాతవార్త: బిజెపి కార్యకర్తలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యుద్ధ సైనికుల్లా పని చేసే ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తెలిపారు. మండల పరిధిలోని నాగులవంచ వంకాయలపాటి రామయ్య ఫంక్షన్‌లో శుక్రవారం బిజెపి మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. తొలుత నాగులవంచ గ్రామంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు స్వాగతం పలికారు. కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విస్తృత సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పాటించవలసిన విధి విధానాలను పార్టీ గెలుపు కోసం పటిష్టంగా కృషి చేయాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, చింతకాని మండలాధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, యువ మోర్చా అధ్యక్షులు కొండ గోపి, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి, జిల్లా కిసాన్ ఉపాధ్యక్షులు మద్దిన్ని వెంకటేశ్వర్లు, ఓబిసి మండల అధ్యక్షులు తాతారావు, ఎస్సీ జిల్లావర్గ సభ్యుడు సికిందర్, సిద్దు మియా, అనగాని రామారావు, వరశ్రీను, ముకుందరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై చీటింగ్ కేసులు నమోదు

## - డీఎస్పీ అబ్దుల్ రెహమాన్



కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురిపై చీటింగ్‌కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో నంబర్‌ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను సీజ్ చేసి సదరు వాహనాలపై చీటింగ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. కొత్తగూడెం వన్‌టౌన్, టూటౌన్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా నంబర్ త్రీటౌన్ పరిధిలో పట్టుబడిన వారిపై, దొంగతనాలకు పాల్పడే నేరస్తులు నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారని, అట్టి నేరాల నియంత్రణ, ఛేదన కోసం ఈ విదంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కొత్తగూడెం పట్టణ, పరిసర ప్రాంతాల్లో నంబర్ ప్లేట్లు లేకుండా కానీ నంబర్ ప్లేట్లు టాంపర్ చేసి కానీ ఎవరైనా పట్టుబడితే వారిపై చీటింగ్ కేసులు నమోదు చేస్తామన్నారు. నేరాల నియంత్రణకు పోలీసు వారు చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్, ట్రాఫిక్ ఎస్సైలు నరేషన, మదార్, సిబ్బంది పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించిన డీఎస్పీ



కొత్తగూడెం క్రైం, మార్చి 29 - ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నందున రౌడీషీటర్లు ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడితే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్‌తో కలిసి వన్‌టౌన్ పరిధిలో రౌడీషీటర్లకు శుక్రవారం కౌనినసలింగ్ నిర్వహించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రౌడీలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా ఏదైనా నేర కార్యకలాపాలకు పాలపడితే తీవ్రమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకనైనా రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిసి ఉండాలని, మంచి నడవడికతో మెలగాలని సూచించారు. అల్లర్లు, గొడవలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు.

## విస్తృతంగా వాహనాలు తనిఖీలు



కొత్తగూడెం క్రైం, మార్చి 29 - ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా అక్రమంగా నగదు, మద్యం సరఫరా కాకుండా కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ



ఆధ్వర్యంలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో పెనగడప గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద శుక్రవారం విస్త్రతంగా వాహనాలు తనిఖీ చేశారు.



## పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్యానల్ ఎన్నికలు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 29 - ప్రభాతవార్త:




పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్యానల్ ఎన్నికలు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆరు క్లస్టర్లలో జరిగాయి. ఈ ఎన్నికల్లో గడ మల అంజయ్యప్యానల్ విజ యం సాధించింది. ఈ ఎన్నికల్లో 395 మంది లెక్చరర్లు తమ ఓట్లు వినియోగించుకున్నారు. అంజయ్యకు 250 మెజార్టీ ఓట్లు రావడంతో ఆయన విజయం సాధించారు. ప్యానల్ అధ్యక్షుడిగా జి.అంజయ్య, జనరల్ సెక్రటరీగా ఉదయ్‌కుమార్, ట్రెజరర్‌గా కిరణ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ కే.విష్ణు, ఉమెన్ సెక్రటరీగా స్వాతిరెడ్డి, మల్టీ జోన్2 సెక్రటరీగా జయకృష్ణ, మల్టీజోన్1 సెక్రటరీగా ఆర్.వెంకటేశ్వర్లు విజయం సాధించారు. ఎలక్షన్ కమిటీ సభ్యులుగా సైదులు రవి, జగత్‌ప్రభు, సునీత, రాజేష్ నాయక్, రాజశేఖర్‌రెడినడ, శ్రీధర్‌రెడ్డిలు వ్యవహరించారు.

## ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్‌లో అభ్యర్థుల వయస్సుఅర్హత మినహాయించాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 29 - ప్రభాతవార్త: సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్‌లో అభ్యర్థుల వయస్సు అర్హత 40 సంవత్సరాలు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ మహిళా దివ్యాంగ అభ్యర్థులకు మరో ఐదు సంవత్సరాలు అధనంగా మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ విద్యార్థి యువజన జేఏసీ కన్వీనర్ దుగ్గిరాల సుధాకర్ డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడక ముందు 15 సంవత్సరాల నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ లేక ఇటు తెలంగాణ వచ్చిన తర్వాత పది సంవత్సరాల నుంచి నోటిఫికేషన్లు లేక అనేక మంది చదువుకున్న యువత ఉద్యోగాలు లేక అనేక పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి తమ వయస్సు కూడా అయిపోయేదానికి వచ్చిందని, యాజమాన్యం, సీఎం రేవంత్‌రెడ్డి పెద్ద మనసుతో ఆలోచించి ఈ ఒక్కసారి 40 సంవత్సరాలు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, దివ్యాంగ అభ్యర్థులకు మహిళలకు మరో ఐదు సంవత్సరాలు వయస్సు మినహాయింపు ఇవ్వాలని కోరారు.



## ఘనంగా శుభ శుక్రవారం




చంద్రుగొండ, మార్చి 29 - ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం శుభశుక్రవారం కార్యక్రమాన్ని క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలోని ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో ఏసుప్రభువుకు శిలువ వేసిన తీరును కళ్లకు కట్టినట్లు చూపించారు. ఏసు ప్రభువుకు శిలువ వేసిన రోజును శుభశుక్రవారంగా జరుపుకుంటారని విచారణ గురువు రమేష్ తెలిపారు. చంద్రుగొండ గ్రామం నుంచి అయ్యన్నపాలెం ఆర్సీఎం చర్చి వరకు ఏసు శిలువ మార్గంను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సారేపల్లి శేఖర్, భోజ్యా నాయక్, గాదె శివప్రసాద్, చాపలమడుగు ప్రసాద్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు. అన్ని చర్చీల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి.

## శిలువలో పలికిన ఏడు మాటలు ధ్యానం

### - శాంతి ప్రేమ, కరుణ ఏసు చూపిన మార్గం




చుంచుపల్లి, మార్చి 29 - ప్రభాతవార్త: మండలంలోని రుద్రంపూర్ పేతురు దేవాలయంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. సీఎస్ఐ సంఘ కాపరి పాస్టరేట్ చైర్మన్ ఏసుబాబు సెక్రటరీ రవి, రత్నరాజు, ట్రెజరర్ మేరీ కుప్ప స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా 12 గంటల నుంచి మూడు గంటల సమయం వరకు ఏసు శిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానించడం జరిగింది. పలువురు ప్రత్యేక గీతాలు ఏసుప్రభువును స్మరిస్తూ పాటలు పాడటం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని ప్రార్ధన చేశారు. ప్రతీ ఒక్కరూ ఎంతో నిష్టతో 40 రోజులు ఉపవాసాలు ఉంటూ గుడ్‌ఫ్రైడే మంచి శుక్రవారంను ఎంతో పవిత్రంగా ఆచరిస్తూ శిలువలో మా పాపాల కోసం కల్వరి గిరిలో ఎన్నో శ్రమలోందిన ఏసుక్రీస్తుని స్మరిస్తూ ప్రతీ ఒక్కరూ కన్నీటితో ప్రార్ధిస్తూ పాపముల కోసం కల్వరి గిరిలో ఏసుక్రీస్తును ధ్యానిస్తూ మరలా మేము ఎటువంటి పాపంలో పడకుండా మమ్ములను మా కుటుంబాలను మీ ఆధీనంలో ఉంచుకోవాలని ఆ ఏసుక్రీస్తుని వేడుకుంటున్నామన్నారు.

## అనుమతులు ఇవ్వనట్లేనా..?!

### - యువ క్రీడాకారులపై సింగరేణి సవతి తల్లి ప్రేమ

### - సింగరేణి అధికారుల స్పందన కరువు...

కొత్తగూడెం, మార్చి 29 - ప్రభాతవార్త: "సింగరేణి సంస్థ కోట్ల నిధులు వెచ్చించి ఆధునీకరించిన రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ క్రీడా మైదానం మూన్నాళ్ల ముచ్చటగానే మారిందని చెప్పక తప్పడం లేదు... అధికారుల తీరు గురించి విన్న వారు...' ' ఎందుకంటే క్రీడాకారుల సౌకర్యం కోసం లక్షల రూపాయలు వెచ్చించి గ్రౌండ్‌లో మంచిగా వెలుతూరు ఉండేందుకు ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేశారు. అయితే వేసవి కాలంలో పగలు ఎండ తీవ్రత వల్ల రాత్రి సమయాల్లో క్రికెట్, ఇతర ఆటలు ఆడేందుకు అనువుగా ఉంటుందని పర్మిషన్ ఇవ్వాలని కొందరు క్రీడాకారులు కోరగా... అధికారులు మాత్రం అందుకు నిరాకరించారు. అయితే అసలు విషయం ఏంటంటే రాత్రి సమయంలో లైట్లు సరిగ్గా వెలగడం లేదని, వెలుతురు ఉండదు కాబట్టి మీకు పర్మిషన్ ఇవ్వడం లేదని అధికారులు తేల్చి చెప్పేశారు. అయితే రెండుమూడు నెలల క్రితం ఏర్పాటు చేసిన లైట్లు పనిచేయడం లేదని చెప్పడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అయితే ఎక్కువగా పోలీస్, ప్రెస్, విద్యుత్‌శాక, విద్యాశాఖ ఇలా పలు శాఖల అధికారులు ఆడేందుకు ఇష్టం చూపుతున్నా కానీ అధికారుల తీరుతో నిరాశ చెందుతున్నారు. కేవలం సింగరేణీయులకే ఇస్తారా... బయటి వారికి, డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. అయితే శుక్రవారం 'వార్తా పత్రికలో వచ్చిన కథనానికి ఓ అధికారి గ్రౌండ్‌కు వెళ్లి పరిశీలించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అధికారుల తీరు మారాలని, ఎవరికైనా సరే గ్రౌండ్‌లో ఆడేందుకు అవకాశం కల్పించాలని, రాత్రి సమయాల్లో కూడా క్రీడా పోటీలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించాలని స్థానిక యువకులు కోరుకుంటున్నారు.

# పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

### రేపు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఖమ్మం రాక - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



పాల్వంచ, మార్చి 29 - ప్రభాతవార్త: ఈ నెల 31వ తేదీన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సేమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అద్యక్షుడు మంద ప్రభాకర్, విశిష్ట అతిథిగా రాష్ట్ర కో ఆరినడనేటర్ మాతటాపురం బాలయ్యలు హాజరుకానున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం10 గంటలకు ప్రారంభం కానున్న సమావేశంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారన్నారు. జిల్లా కమిటీ నాయకులు, మహిళా నాయకులు, కార్మిక విభాగం, అన్ని శాఖల నాయకులు, బహుజన వలంటరీ ఫోర్స్ సభ్యులు, బీఎస్పీ కార్యకర్తలు, అభిమానులు జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వినుకొండ రంజిత్, కొప్పుల వినయ్‌కుమార్, గుడిమెట్ల లోకేష్, నన్ను, హరికృష్ణ పాల్గొన్నారు.

# సీఎం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే ఏప్రిల్ 1 నుంచి సమ్మె చేస్తాం- పాల్వంచ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు అందజేత



పాల్వంచ, మార్చి 29 - ప్రభాతవార్త: టీవీవీపీ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు బండి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసూనత ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత ఐదు నెలలుగా జీతాలు లేక చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీసునతన్న కార్మికులకు మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు జీతాలు సకాలంలో రాక కుటుంబ పోషన ఎల్లతీయలేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం కాట్రాక్టు కార్మికులకు 1వ తేదీకల్లా వేతనాలు చెల్లిస్తామని చెప్పి ఉన్నారని, ఆ హామీని అమలు చేయాలని కోరారు. సీఎం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలాన్నరు. లేకపోతే ఏప్రిల్ 1వ తేదీ నుంచి సమ్మె చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా సహాయ కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పద్మజ, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నవరపు వెంకటేశ్వర్లు, పాషా, రామకృష్ణ, కనకదుర్గ, అజయ్, నాగలక్ష్మి, పద్మ, స్వరూప, జ్యోతి, రాము, దినేష్, గోపాల్, రామకృష్ణ, సుజాత, రుక్మిణి, హుస్సేన్, సత్యవతి, హేమంత్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### - ముగింపు వేడుకలో పాల్గొన్న డైరెక్టర్ పా శ్రీనివాస్







కొత్తగూడెం, మార్చి 29 - ప్రభాతవార్త: సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో శుక్రవారం డైరెక్టర్ (పా) ఎన్వీకే శ్రీనివాస్ కొత్తగూడెం రీజియన్‌లోని కార్పోరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియా సింగరేణి ఆస్పత్రుల వైద్యులు, స్టాఫ్ నర్సులు, వార్డు అసిస్టెంట్‌లకు రెండురోజుల అత్యవసర చికిత్స అయిన బీఎల్ఎస్, ఏఎల్‌సీఎస్, సీపీఆర్‌పై నిర్వహించిన శిక్షనా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. జీవీకే ఫౌండేషన్ వారి ఈఎంఆర్ఐ వైద్యులచే నిర్వహించిన శిక్షణా తరగతుల్లో బేసిక్ లైఫ్ సపోర్టు, అడ్వాన్స్ ట్రామా లైఫ్ సపోర్టు, కార్డియోపల్మనరీ రేశస్టేటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. డైరెక్టర్ (పా) ఎన్వీకే శ్రీనివాస్ మాట్లాడుతూ... సింగరేణి ఉద్యోగులకు , కుటుంబ సభ్యులకు, కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో సింగరేణి ప్రధాన ఆస్పత్రి సహా అన్ని ఏరియా ఆస్పత్రులను ఆధునీకరించామని అన్నారు. అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండేందుకు వీలుగా ఇటీవల మరికొంత మంది స్పెషలిస్టు డాక్టర్లను కూడా నియమించుకున్నామన్నారు. అదే విధంగా ఇంకా మెరుగైన సేవలను అందించడానికి ఖర్చులకు వెనుకాడకుండా కార్పోరేట్ ఆస్పత్రులకు కూడా రిఫరల్ చేస్తున్నామన్నారు. అత్యవసర సమయాల్లో రోగులకు అత్యవసర చికిత్సలైన సిబ్బందికి బీఎల్ఎస్, ఏఎల్‌సీఆర్, సీపీఆర్‌పై ఆస్పత్రులలో పనిచేసి ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో గత రెండు వారాలుగా సింగరేణి వ్యాప్తంగా గల అన్ని ఏరియాల్లోని 120 మంది వైద్యులు, 160 మంది స్టా ఎ. నర్సులకు, 120 మంది వార్డు అసిస్టెంట్లకు కలిపి మొత్తం 400 మంది శిక్షణ కార్యక్రమలను కూడా నిర్వహించి అధునాతన వైద్య పద్దతులపై అందరికీ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లకు, నర్సులకు, సిబ్బందికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. సింగరేణి వైద్య సిబ్బందికి శిక్షణ ఇచ్చిన జీవీకే ఫౌండేషన్ వారి ఈఎంఆర్ఐ డాక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఎంవో డాక్టర్ సుజాత, ఏసీఈఎంవో డాక్టర్ విక్టర్ వందనం, డీవైసీఎంవో సునీత, మాట్రోస్ మిస్, డాక్టర్లు కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, మాలతీ పాల్గొన్నారు.

# మాలమహానాడు రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి



కొత్తగూడెం, మార్చి 29 - ప్రభాతవార్త: జాతీయ మాలమహానాడు రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలని జిల్లా అద్యక్షుడు పూల రవీందర్ అన్నారు. సింగరేణి హెడ్డాఫీస్ ఎదురుగా ఉన్న ఎస్సీ,ఎస్టీ ఆఫీస్‌లో జాతీయ మాలమహానాడు జిల్లా విస్రృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడిపది జిల్లాలను కలుపుకొని రాజ్యాంగ రక్షణ యాత్ర రాష్ట్ర అద్యక్షుడు పిల్లి సుధాకర్ నేతృత్వంలో రాష్ట్ర కమిటీ వారు ఏప్రిల్ రెండవ తారీకున అలంపూర్ నుంచి ప్రారంభించే రాజ్యాంగ రక్షణ యాత్ర ఏప్రిల్ 8వ తేదీన హైదరాబాద్‌లో బహిరంగ సభ ద్వారా ముగింపు కార్యక్రమం ఉంటుందని అన్నారు. జిల్లాలో ఏప్రిల్ 4వ తేదీన పోస్టాఫీస్ సెంటర్‌లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ఈ యాత్ర చేరుకుంటుందని, మేధావులు, అంబేద్కర్ వాదులు, దళిత, గిరిజన బహుజనులందరూ కూడా ఈ యాత్రకు సంఘీభావం తెలిపేందుకు రావాలని పిలుపునిచ్చారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## పలు ప్రాంతాల్లో పర్యటించిన కొత్వాల



పాల్వంచ అర్బన్, మార్చి 29 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణంలోని మంచికంటినగర్ పాలకొయ్యతండా, పాత పాల్వంచ ప్రాంతాల్లో శుక్రవారం డీసీఎంఎస్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు. మంచికంటినగర్‌లో మహిళా కాంగ్రెస్ నాయకులు స్వాతిరెడ్డి, చారిల గృహాలలో దైవ కార్యక్రమాల్లో, పాత పాల్వంచలో గడదేశి వెంకట్ గృహంలో దైవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాలె జానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, శివారెడ్డి, బద్దె కిషోర్, బాలినేని నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీక గుడ్‌ఫ్రైడే





పాల్వంచ అర్బన్, మార్చి 29 - ప్రభాతవార్త: లోక కరుణామయుడు ఏసుక్రీస్తు మహా త్యాగానికి గుర్తుగా నిర్వహించే పండుగ గుడ్ ఫ్రైడే అని డీసీఎంఎస్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా పాత పాల్వంచ రామానంద తీర్ధ కాలనీలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్ధనల్లో కొత్వాల పాల్గొని క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. చర్చి పాస్టర్ అనీల్‌బాబును కొత్వాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశ్వర్లు, తంబళ్ల వెంకటనారాయణ, గడదేశి ప్రభాకర్, వాసుమళ్ల సోమయ్య, గుర్రం జానయ్య, కాంగ్రెస్ పార్టీ ఎల్‌డీఎం కన్వీనర్ బద్ది కిషోర్, నాయకులు కాపా శ్రీను, వజ్జల రాము, గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుని కల్యాణం కోసం తలంబ్రాల తయారీ



పాల్వంచ రూరల్, మార్చి 29 - ప్రభాతవార్త: స్థానిక పాల్వంచ దమ్మపేట రోడ్‌లో ఉన్న శ్రీనివాసగిరి గుట్టపై ఏప్రిల్ 4వ తేదీన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాసస్వామి కల్యాణ వేడుకలు జరగబోతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం



స్వామివారిని అలంకరించుకొని స్వామివారికి పసుపుకొమ్ములు దంచి కల్యాణ తలంబ్రాలను ముత్తైదువులు తయారు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఏర్పాట్లలో పాల్గొన్నారు.

# భారంగా మారిన బతుకులు



**దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :** చేతి వృత్తులకు రోజు రోజుకి ఆధరణ కరువవుతోంది. ముఖ్యంగా కుమ్మరి కులాన్ని పట్టించుకునే ప్రభుత్వాలు గానీ లేదా పాలకులు గానీ కరువయ్యారు. గుండ బ్రహ్మ వంశానికి చెందిన వారై కలియుగంలో శాలివాహనులుగా పిలవబడుచున్న కుమ్మరులకు ,వారి చెతి వృత్తికి ఆధరణ కరువైంది. వారి జీవిత భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారిపోయింది. కండలు కొనే వారు లేక కుటుంభ పోషణ భారంగా మారింది. వేసవి కాలం వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో గుర్తుకు వచ్చేది చల్లని మంచినీరు. అవి పోయడానికి అవసరమైన చల్లని కుండలు, లేదా రంజాన్ లు. మరి ఇవి ఎలా తయారవుతాయి...? ఎక్కడ తయారవుతాయి...? ఎవరు తయారు చేస్తారు...? ఎక్కడ లభిస్తాయి...? అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరికి రావడం సహజం. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నకొద్దీ కుండల్లో నీటిని ఎంతగా త్రాగితే అంతగా మన ఆరోగ్యం బాగుంటుందని వైద్యులు, నిపుణులు చెబుతుంటారు. కానీ తయారు చేసే వారికి మాత్రం ఆధరణ కరువవుతోంది. పేదోడి ఫ్రిజ్ గా పిలవబడే కుండలలో నేటి తరం ప్రజలు ఎందరు చల్లని నీటిని త్రాగుతున్నారు..చెప్పండి. ప్రతి ఒక్కరూ వేల రూపాయలు ఖర్చుపెట్టి బ్రాండెడ్ ఫ్రిజ్‌లను ,వాటిలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ బాటిల్స్ లోని నీటిని త్రాగడానికి ఇష్టపడుతున్నారే తప్ప కుండలను మాత్రం ఏ ఇంట్లోను చూడలేక పోతున్నాము. గత రోజుల్లో ప్రతి ఇంట్లో ఇక ప్రక్కన ఇసుక వేసి దానిపై కుండను ఉంచి వాటిలో నీటిని నింపుకొని త్రాగేవారు. ఆరోజుల్లో ప్రజలు చాలా ఆరోగ్య వంతంగా కూడా ఉండేవారు. నేటి ప్రజలకు అది మొరటుగా కనిపించడం మన దురదృష్టకరం. మండు టెండలో రెండు కుండలైనా అమ్ముడు పోవా...? అంటూ ఎండని పైతం లెక్క చేయకుండా తాను చేసిన కుండలను రోడ్డుపై పెట్టుకొని గిరాకి కోసం ఎదురుచూస్తూ కుమ్మర్లు కాలం వెళ్ళదీస్తున్నారు. రోజంతా కూర్చుంటే దయగల మారాజు లైవరైనా కుండలు కొనుక్కుంటే ఆ రోజు పండగలా భావించే కుమ్మరులు ఎందరో నిర్భాగ్యులు ఆదరణ కోల్పోతున్నారు. కనీసం నేను " కుమ్మరి వాడిని " అని పుప్పుకోలేక పోతున్నారు. కుమ్మరి కుండలతో ప్రజలకు అవసరాలు లేవా..? రావా..?అని ప్రశ్నిస్తున్నారు.

**కుండల ప్రాముఖ్యత :** భూమిపై ప్రాణం ఉన్నంతవరకూ మట్టికుండలు ఎంతగానో ఉపయోగపడతాయి. చావు పుట్టుకల్లో కుండలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. అంతేగాక వివాహాలకు, గృహ ప్రవేశాలకు, జాతరలకు, దేవుడి కళ్యాణాలకు, భోణాలకు, చలి వేంద్రాల ఏర్పాట్లకు ఇలా ప్రతి దానికి మట్టి కుండలు లేదా మట్టి పాత్రలు ఏదైనా సరే కుమ్మరి కుండలతోనే అవసరం ఉంది. అంతేగాక కల్లుగీతకు గతంలో మట్టికుండలను ఉపయోగించే వారు. ప్రస్తుతానికి వైద్యుల సలహాల మేరకు మట్టి పాత్రలలో వంటలు చేయాలని ప్రచారం చేయడంతో వంట పాత్రలు కూడా మట్టితోనే తయారు చేయించుకుంటున్నారు. మట్టి పాత్రలలో వంటలు చేయడం వలన రుచితో పాటుగా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చుననే నగ్న సత్యం ఈ తరం యువకులకు ఎందరికి తెలుస్తుంది. ఇలా మట్టి కుండలతో ప్రతి ఒక్కరికీ అవసరాలు ఎన్నో ఉన్నాయి. గతంలో వివిద క్లబ్‌లు కార్యాలయాలు, సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఫ్యాన్స్ లు ఇలా ప్రతి వారు చల్లని చలి వేంద్రాలను ఏర్పాటు చేసి కుండలలో నీటిని ప్రజలకు అందించేవారు. ఇప్పుడు అవికూడా కనుమరుగయ్యాయి. దీంతో కుమ్మరులకు గిరాకీ బాగా తగ్గుముఖం పట్టింది.

### కుండల తయారి చాలా ఖర్చులతో కూడిన పని :

మట్టికుండల తయారీ అనేది చాలా ఖర్చుతో కూడుకున్న చేతిపని. వేసవికాలం రాబోతుందంటే చాలు కుమ్మరులు చాలా బిజీ గా ఉంటారు. ఎందుకంటే సంవత్సరం మొత్తం ఖాళీగా ఉండి ఒక్క వేసవి కాలం మాత్రమే కుండల తయారీకి అనుకూలంగా వాతావరనం ఉంటుంది కాబట్టి. దాదాపుగా 20 నుండి 30 కిలోమీటర్ల దూరం వెళ్ళి అనుకూలమైన చెరువుమట్టిని సేకరించాలి. అక్కడ సంబంధిత అధికారులు, గ్రామస్థులకు కొంత ముడుపులు చెల్లిచాల్సి వస్తుంది. అది కూడా నేటి రోజుల్లో కరువైనట్లు సమాచారం. చెరువునుండి ఎర్రమట్టి, నల్లమట్టిని సేకరించి దానిని ఎడ్ల బండులపై ఇంటికి తీసుకురావలంటే దాదాపుగా ఒక్కబండికి 2000 రూలనుండి 3000 వేల వరకు ఖర్చులు అవుతాయంటున్నారు కుమ్మర్లు. వాటిని తమ వృత్తి నైపుణ్యంతో వివిద భాగాలలో కుండలుగా తయారు చేసే వరకు ఒక్కో కుండ ధర 100 నుండి 150 వరకు, రంజాన్ ధర 150 నుండి 170 వరకు ప్రాధమికంగా ఖర్చులు అవుతాయి. వాతావరణం సానుకూలంగా ఉంటే ఎటువంటి ఇబ్బంధులు ఉండవు .గానీ వాతావరణం అనుకూలించకపోతే మాత్రం చేసిన మట్టి కుండలు మరలా మట్టిలా ముద్ద అవుతాయి. దీంతో భారీగా కుమ్మర్లు నష్టపోతారు.

**ఆధరణ కరువు :** కష్టపడి తయారు చేసిన మట్టి కుండను చాలా చులకన భావంతో ప్రజలు చూస్తుంటారు. కుమ్మరులను ఆధరించడానికి ఏమాత్రం మొగ్గుచూపరు. ఎందుకంటే కల్మషంలేని మట్టిని నమ్ముకొని, కల్మషంలేని మాటలతో కుమ్మరులు జీవిస్తారు గనుక.కుండ తయారైన తర్వాత రేటు చెబితే వామ్మో అంత ఎక్కువునా...? కొడితే పగిలే పోతుంది గా..? అంటూ హేళన చేస్తారు. నిజమే గాని ఆ కుండ తయారీ వెనుక ఆ కుటుంభం పడ్డ కష్టం ఎవరైనా ఆలోచిస్తారా..? పట్టణాల్లో మరింతగా చులకన చేస్తారు. నాగరికత ప్రపంచంలో పాత్రలు వివిద రకాల వస్తువులు స్టీలు,ప్లాస్టిక్,రాగి వంటి ద్వారా ప్రజలకు చేరువ కావడంతో కుమ్మరి కుండలకు ఆధరణ కరువైంది.

### ఈ తరం వాళ్ళకి కుండల తయారీ తెలియదు



" ఈ తరం కుమ్మరులకు కుండలు ఎలా తయారు చేయాలో తెలియదు. దాదాపుగా 50 సంవత్సరాలనుండి కుండలు తయారు చేస్తున్నాము గానీ, ఏ ప్రభుత్వం కూడా ఆదు కోలేదు. కుమ్మరి వృత్తి అనేది మా తరంతోనే అంతరించి పోతుందనే భయం ఉంది. నేటి యువతరం కుండల తయారీ పట్ల శ్రద్ధ చూపడంలేదు. ఆధరణ లేక పోవడం వల్లనే ఇబ్బంధులు పడుతున్నాము. "

### శ్రమ వృధా అవుతోంది..



నేను గత 30 సంవత్సరాలుగా కుమ్మరి వృత్తి చేస్తున్నాను. చేసి చేసి వయస్సు దాటిపోతుంది. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మా కుండల ధరలు పెరగడం లేదు. దీంతో మా శ్రమ అంతా వృధా అవుతోంది. ఒక్క కుండ తయారు చేయాంటే దాదాపుగా మూడు రోజుల సమయం పడుతోంది. ఈ పని తప్ప వేరే పని రాదు. దీనికి సరైన ఆధరణ గుర్తింపు లేదు. దాంతో మా బ్రతుకులు భారంగా మారాయి.

### కుమ్మరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలి



ఎన్ని ప్రభుత్వాలు మారినా కుమ్మరులకు సరైన గుర్తింపు లేదు. కుమ్మరి వృత్తి చేస్తున్న వారికి ప్రభుత్వం అండగా ఉండి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. మట్టి సేకరణకు, కుండలు కాల్చుడానికి షెడ్లు, ఏర్పాటు చేసి తయారు చేసిన కుండలను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఆర్థికంగా చేయూత నందించాలి. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రుణాలు, ఆధునిన పనిముట్లను అందించాలి.

ఆధరణ కోల్పోతున్న కుమ్మర్లు
కుండల తయారీకి పెరుగుతున్న వ్యయం
కుమ్మరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి
వేసవిలోనూ కనిపించని గిరాకి
పేదోడి ఫ్రిజ్ అనగానే చులకన భావం

# హై ఓల్టేజ్ లైన్ వేసేటప్పుడు నిబంధనలు పాటించరా..!



అవసరం లేకపోయినా 11కేవీ హై ఓల్టేజ్ లైన్ ఏర్పాటు
తమకు తెలియదని చెప్తున్న కాలనీ వాసులు

**పాల్వంచ క్రైం, మార్చి 29 – ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణంలోని అయ్యప్పనగర్ గృహ యజమానులకు ఎలాంటి సమాచారం లేకుండానే భద్రాచలం రోడ్ నుంచి సుగుణ గార్డెన్‌కు వెళ్లే దారిలో అక్రమంగా నిబంధనలను తుంగలోతొక్కి 11కేవీ హై ఓల్టేజ్ లైన్ వేస్తున్నారు. అయితే 20 అడుగుల వెడల్పు కలిగి ఉననన రోడ్డులో మున్సిపల్ కమిషనర్ అనుమతులు పాల్వంచ సబ్ స్టేషన్ ఏఈ ఫీల్డ్ మీదకు రాకుండా వీధి వెడల్పు చూడకుండా అక్రమ అనుమతులు మంజూరు చేశారు. ప్రమాదభరితంగా హై ఓల్టేజీ కరెంట్ లైన్‌కు పూనుకోవడంతో ప్రజలు ప్రాణాలకు రక్షన లేకుండా ప్రవర్తించడం శోచనీయం దారుణ సంఘటనలకు నిదర్శనంగా వారి ప్రదర్శన ఉందని ప్రజలు చెప్పున్నారు. సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్‌కు అయ్యప్పనగర్ ప్రజలు ఫోన్ చేయగా... సార్ ఇన్సూలేషన్ కేబుల్ లేకుండా 11కేవీ లైన్ పర్మిషన్ ఇవ్వడం వల్ల గృహ యజామనులు షార్ట్ సర్క్యూట్‌లు జరిగి ప్రమాదభరితంగా నిప్పు రవ్వలు గృహోకరణ వస్తువులు, ప్రజల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని స్థానికులు చెప్తున్నారు. గతంలో అలయ్యనగర్‌లో ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయి. వద్దు సార్ ఆపండి అంటే దురుసుగా మాట్లాడి మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి నేను లైన్ అయితే వేస్తా అని వితండవాదం చేస్తూ ఫోన్ కట్ చేయడం జరిగిందని అయ్యప్పనగర్ వాసులు చెప్తున్నారు. సబ్ స్టేషన్‌లో పనిచేసే కాంట్రాక్టర్, వర్కర్స్‌తో కరెంట్ ఏడీఈ, ఏఈ ఇదేమిటని అడిగితే ప్రజల మీదకు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా మేము ఇలోకలిటీ లోనే ఉంటామని, మాకు హై ఓల్టేజ్ కరెంట్ అవసరం అని మీడియా ప్రతినిధులకు చెప్పడం కొసమెరుపు. సబ్ స్టేషన్‌లో ప్రైవేట్ కాంట్రాక్టర్‌గా సకినాల వెంకన్న అనే అతను గిరిజన ప్రాంతాల్లో ఉన్న వారితో కరెంట్ తక్షణ జాగ్రత్తలు లేఉకండా హై ఓల్టేజ్ కేబుల్ పనులు చేస్తూ ఉండటం మరణానికి దారి తీస్తాయని, వారి కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మాకు విద్యుత్ సమస్య లేదు : స్థానికుడు



మా కాలనీలో అసలు కరెంట్ సమస్య అనేదే లేదు. అయినా అనవసరంగానే ఈ 11కేవీ లైన్‌ను ఏర్పాటు చేశారు. దీని వల్ల మాకు ఉపయోగం లేదు కానీ ప్రమాదం అయితే పొంచి ఉందనే చెప్పాలి. మేం ఎవరినీ 11కేవీ లైన్ ఏర్పాటు చేయమని కూడా అడగలేదు. అధికారులు అత్యుత్సాహంతోనే లైన్‌ను ఏర్పాటు చేశారు.

### మాకు కరెంట్ సరఫరా మంచిగానే ఉంటుంది : స్థానికురాలు



మేం అయ్యప్పనగర్‌లో నివాసం ఉంటున్నాం. మాకు కరెంట్ సమస్య లేదు. మంచిగానే విద్యుత్ సరఫరా ఉంది. అయితే 11కేవీ లైన్ ఎందుకు ఏర్పాటు చేస్తున్నారో కూడా తెలియదు. ఎందుకు అని అడిగితే అధికారులు కూడా సమాధానం ఇవ్వడం లేదు.

### అధికారుల తీరు మార్చుకోవాఇ : కల్యాణం లక్ష్మీపతి, టీడీపీ నేత



విద్యుత్, మున్సిపల్ అధికారులు అత్యుత్సాహంతో అవసరం లేకపోయినా కానీ 11కేవీ లైన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి ప్రజలతో మాట్లాడితే తమకు దీని గురించి సమాచారం లేదని చెప్తున్నారు. అవసరం లేని చోట 11కేవీ లైన్ ఎందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం సరికాదు. ఎక్కడైతే ఖచ్చితంగా విద్యుత్ సమస్య ఉందో అక్కడ పరిష్కరించి నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తే సరిపోతుంది.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా ?

నిమ్మకు నీరెత్తినట్టు విద్యాశాఖాధికారుల తీరు
మాముళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు
నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై చర్యలేవి
పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్

**చింతకాని, మార్చి 29, ప్రభాతవార్త**

విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...మండల పరిధిలో తిమ్మినేని పాలెం గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తూ టాయిలెట్స్, తరగతి గదులు కడిగించిన విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు. సంఘటన జరిగి రోజులు గడుస్తున్నా నేటికీ సదరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోపోవడం పట్ల విద్యాశాఖాధికారిపై పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. జిల్లాలో పలు హైస్కూల్ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు వ్యవహరించే తీరు వారితో చేయిస్తున్న వెట్టి చాకిరి నిత్యం జరిగే ఘటనలపై స్పందించి బాధ్యులైన సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల చేత బాత్రూమ్‌లో తరగతి గదులు కడిగిస్తున్న ఉపాధ్యాయులను తక్షణమే



సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కళ్లకి కొట్టచ్చినట్టు ఉపాధ్యాయులు వ్యవహరించిన తీరు విచారణలో తప్పే అని తేలినా జిల్లా విద్యాశాఖ అధికారి కళ్లు లేని కబోధుల్లా మౌనంగా ఉండడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలో జిల్లాలో పలు సందర్భాల్లో జరిగిన గాని, గతంలో నేరుగా పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినా గాని పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తిమ్మినేని పాలెం హైస్కూల్‌లో దుర్మార్గానికి బాధ్యులైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోకపోతే పిడిఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.




**మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం**

# అత్యంత భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

**- ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29 :*

మణుగూరు మండలంలో గుడ్‌ఫ్రైడే వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు మరణాన్ని క్రైస్తవులు స్మరించుకుంటూ చేసిన ఉపవాస దీక్షలు చేస్తూ శుక్రవారం చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని అన్ని చర్చిలలో పాస్టర్లు ఏసుక్రీస్తు స్మరించుకుంటూ మానవాళి కోసం ఏసుప్రభు చేసిన సేవలను త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. ఏసుక్రీస్తు సిలువ వేసిన సమయంలో పలికిన మాటల గురించి



పాస్టర్లు సంఘం సభ్యులకు తెలియజేశారు. ప్రతిఒక్కరు సత్యమార్గాన్ని అలవరచుకోవాలని, తల్లిదండ్రులపట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. తొలుత ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఆరాధనలో పాల్గొని దేవుని మహిమపరిచి ఉన్నారు. చర్చి పాస్టర్లు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా చేయాలి

**- సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29 :*



మణుగూరు మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా లేక ప్రజలు అవస్తలు పడుతున్నారని, వెంటనే అధికారులు మంచినీటి సరఫరా చేయాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్సిపాలిటీ ప్రజలు గత మూడు రోజులుగా మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన ప్రజలకు వెంటనే మంచినీటిని అందించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం వేసవిలో ఇదే పరిస్థితి ఉంటుందని ముందే తెలిసినా చర్యలు చేపట్టకుండా అధికారులు నిర్లక్ష్యం వహించారన్నారు. ఇప్పటికైనా తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని అన్నారు. ఈ సమావేశంలో సోందె కుటుంబరావు, తోట రమేష్, ఎస్వీ.నాయుడు, జక్కుల రాజబాబు, భిక్షం, సీతారాముడు, ప్రసాద్, కోటి, రాములు పాల్గొన్నారు.

## పూసపల్లి కుట్ర అక్రమకేసును ఎత్తివేయాలి

**- పీవోడబ్ల్యూ భద్రాచలం డివిజన్ కమిటీ**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29 :*



సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీపై విధించిన పూసపల్లి కుట్ర అక్రమకేసును బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ పీవోడబ్ల్యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం గౌరవ అధ్యక్షురాలు ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉపా చట్టం కింద నమోదు చేసిన కేసులన్నింటిని ఉపసంహరించు కోవాలన్నారు. ఎన్ఐఏ దాడులను ఆపాలని, ప్రజాస్వామిక పద్ధతిలో పాలన కొనసాగాలని ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షురాలు రాధ, సభ్యులు లక్ష్మి, ఐఎఫ్‌టీయూ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29 :*



లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో బేతంచర్ల వెంకటేశ్వరరావు సహకారంతో పట్టణంలోని ప్రజల వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు డాక్టర్ కోటేశ్వరరావు, అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, మీరా హుస్సేన్, గాజుల రమేష్‌కుమార్, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29 :*



మణుగూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి వాసిరెడ్డి చలపతిరావు, బచ్చల భారతి, కమురున్నీసా బేగం, ఎల్లయ్య, నబీ, రాజ, లోకేష్, పూర్ణ, రామారావు, హరి, మోహన్‌రావు, శంకరయ్య, రాంబాబు, సుమేష్, సతీష్, విజయలక్ష్మి, రమ, చందర్‌రావు, బుల్లబ్బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫాం ఇవ్వాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఐఎఫ్‌టీయూ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేసే ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫాం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం ఐఎఫ్‌టీయూ నాయకులు ఏరియా ఎస్వోటూ జీఎం శ్యామ్‌సుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎ.మంగీలాల్, ప్రేమ్ కుమార్, ఆంజనేయులు, వీరబాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వోటూ జీఎంను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నూతన ఎస్వోటూ జీఎంగా బాధ్యతలు చేపట్టిన శ్యాంసుందర్‌ను శుక్రవారం ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు వెలగపల్లి జాన్, బోగా రాజలింగం, పి.పెదనాగయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఆదివాసీలకే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29 :*



సింగరేణి సంస్థలో ఆదివాసీలకు, భూనిర్వాసితులకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని మణుగూరు మండల ఆదివాసీ సేన అధ్యక్షులు సోడే రవికుమార్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ కాంట్రాక్టర్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ 10మంది గార్డులను కొత్తగా నియమించారన్నారు. ఇందులో భూనిర్వాసితులకు, సింగరేణి ప్రభావిత ప్రాంతాల యువతకు మొండిచెయ్యి చూపించారన్నారు. సింగరేణి యాజమాన్యం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు ఆదివాసీ నిరుద్యోగ యువతకు, సింగరేణి భూనిర్వాసితులకు, ప్రభావిత ప్రాంతాల యువతకు కల్పించాలని ఆయన అన్నారు. ఐటీడీఏ పీవో ఆదేశాలను కూడా సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు.

## సెయింట్ ధామస్ చర్చ్ ఫాస్టర్స్ ఆధ్వర్యంలో శిలువ యాత్ర

*అశ్వాపురం,మార్చి29,ప్రభాతవార్త.*



క్రైస్తవుల పవిత్రదినం గుడ్ ఫ్రైడే వేడుకలను మండలంలోని క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు.గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని మండల కేంద్రంలోని సెయింట్ ధామస్ చర్చ్ విచారణ గురువులు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో యేసుక్రీస్తు శిలువయాత్ర నిర్వహించారు.శుక్రవారం ఉదయంనుండి మండలంలోని చర్చ్‌లలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ జగతికి శాంతి సందేశమిస్తూ క్రీస్తు శిలువనెక్కిన రోజును గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటున్నామని సన్మార్గ జీతివాన్ని మానవజాతికి తెలియజేయడంకోసం క్రీస్తు తన రక్తాన్ని చిందించిన రోజును ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

**పలువురి శుభాకాంక్షలు :** గుడ్‌ఫ్రైడే సందర్భంగా మండలంలోని క్రైస్తవులకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య,ఎంపీపీ ముత్తినేని సుజాత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య శుభాకాంక్షలు తెలిపారు.



## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వైరా,మార్చి29,ప్రభాతవార్త:**
వైరా మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైరా మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిలారు సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు ఆత్మగౌరవం నినాదంతో నందమూరి తారక రామారావు ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని రాజకీయ రంగంలోకి అడుగుపెట్టిన ఎన్.టి.రామారావు ఇదే రోజు 1982లో మార్చి29వ తారీఖున తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఈ రోజు వరకు పార్టీ చెక్కు చెదరకుండా పటిష్టమైన కార్యకర్తలతో నిండి ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలుగు ప్రజలకు బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా అడుగడుగునా ఎన్నో సదుపాయాలు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఎస్సీలకు, బిసిలకు, మైనార్టీలకు రాజకీయంగా ఎదుగుదలకు కృషి చేసిన మహానీయుడు ఎన్టిఆర్ అని, అటువంటి నాయకుడు చేతుల మీదుగా ఏర్పడిన వంటి పార్టీ తెలుగుదేశం పార్టీ, ఈనాటికి 42 సంవత్సరాలు ప్రజల ముందున్న అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజల సేవ చేస్తున్నటువంటి టిడిపి అని కొనియాడారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ రామకృష్ణయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శిలు ప్రదీపు రామకృష్ణ, తెలుగు మహిళా నాయకురాలు స్రవంతి, సావిత్రి, చావా ఉషారాణి, తెలుగు రైతు సంఘం రాష్ట్ర నాయకులు మోత్కూరి వెంకటేశ్వరరావు, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, మందడపు మధుసూదన్‌రావు, రమేష్, పూర్ణయ్య, ఉయ్యూరి అప్పారావు, బాణాల వెంకటేశ్వర్లు, వెంకట శ్రీనివాసరావు, బోయినపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



**వైరా,మార్చి29,ప్రభాతవార్త:**
వైరా మండలం కొండకొడిమ గ్రామ సమీపంలోని కల్వరి కొండపై గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సంఘస్తులు క్రీస్తు సిలువ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి కల్వరి కొండ వరకు క్రీస్తు వేషధారణతో సిలువ మార్గాన్ని ఎత్తుకొని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిలువ వార్గం వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. వైరా నియోజకవర్గంలోని వైరా, ఏన్కూరు, కొణిజర్ల మండలాల్లో ప్రతి గ్రామంలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రీస్తు మందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ప్రతిఒక్కరూ క్రీస్తు మార్గాన్ని అనుసరించి శాంతియుతంగా మెలగాలని కోరారు. క్రీస్తు బోధనలు ఎంతో విలువైనవని అన్నారు. సమాజంలో చెడును తొలగించి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్రీస్తు సిలువ మార్గం వద్ద క్రైస్తవులు ఉపవాస దీక్షలు విరమించి పూజలు నిర్వహించారు. కల్వరి కొండ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కోరారు. ప్రార్ధనలు అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ప్రసాద్, కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి దానియేల్, మాజీ సర్పంచ్ దారా వెంకటి, జాన్‌పాల్, యూత్ సభ్యులు జాకోబ్, దారా ప్రసాద్, గోపి, రాధాకృష్ణ, ముత్తమాల ప్రసాద్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

## వెల్డర్ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం



**ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రభాతవార్త29:**
గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ వెల్డర్ తాండ్ర కృష్ణ కుటుంబాన్ని పట్టణంలోని వెల్డర్ దుకాణ యజమానులు అయనకు శుక్రవారంఆర్ధక సహాయం అందజేశారు.అంతకు ముంద అయన మృతదేహన్ని సందర్శించి పూలమాల వేసి నివాళిలర్పించారు.కృష్ణ ఆకస్మిక మృతిపట్ల తాముదిగ్భ్రంతికి గురయ్యామన్నారు.

## బడుగు,బలహీన వర్గా ల అభివృద్ధి కోసం ఏర్పడింది టీడీపీ



**ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త29:**
టీడీపీ 42 ఆవిర్భా వేడుకలను శుక్రవారం పట్టణంలో అపార్టీ నియోజకవర్గ కోర్డినేటర్ ముద్రగడ వంశీ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,బడగు,బహీణ వర్గాల అభివృద్ధి,వారికే రాజ్యాధికారం అనే నినాదం ఉమ్మడి అంద్ర ప్రధేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్డీఆర్ తెలుగుదేశంపార్టీని ఏర్పాటు చేసి అతి తక్కువ నెలల్లోనే అదికారంలోకి వచ్చిన ఘనం ఎన్డీఆర్‌దే అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు రాజకీయం అంటే ఏమిటో తెలిపిననాయకుడు ఎన్‌టీఆర్ అన్నారు.ఈ సందర్భంగ అయనను స్మరించుకుంటు అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



**ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త29:**
పట్టణంలోని అన్ని చర్చిలల్లో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఏసు శిలువ వేయబడిన రోజులు గుడ్ ఫ్రైడేగాజరుపుకోవటం అనవాయితాగా వస్తుంది.ఈ సందర్భంగ అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.పలు చర్చిల్లోన్ని ఫాస్టర్లు బైబుల్‌లోని నితీ బోధనలనుచర్చికి వచ్చిన క్రైస్తవులకు బోదించారు.మరికొన్ని ప్రాంతాల్లో ఏసు సిలువ చేసిన దృశ్యాలతో ఊరేగింపుగా తిరుగారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

**గుండాల, మార్చి 29 ప్రభాతవార్త :**



జాతీయ స్థాయి 33వ సబ్‌జూనియర్ కబడ్డీ పోటీలకు కాచనపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని యనగంటి సుమాంజలి ఎంపిక కావడంపట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శుక్రవారం హర్షం వ్యక్తం చేసారు. వివరాల్లోకి వెళితే జిల్లాల్లోని ములకలపల్లి మండలం టియస్ డబ్ల్యూఆర్‌యస్ పాఠశాల నందు 9వ తరగతి అభ్యసిస్తుంది. ఈ మారుమూల మండలం నుండి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికావడంతో ఈ నెల 31 నుండి ఏప్రిల్ 3 వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరగబోయే 33వ సబ్ జూనియర్ తెలంగాణా రాష్ట్రం కబడ్డీజట్టు తరుపున పాల్గొనేందుకు ఎంపికైనట్లు తెలంగాణా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె జగదీశ్వరయాదవ్ ప్రకటించారు. దీంతో పాఠశాల సిబ్బంది, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసారు. మునుముందు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్థులు తోటి మిత్రులు ఆనందం వ్యక్తం చేసారు.

## నేడు సంత వేలంపాట

**గుండాల, మార్చి 29 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంత వేలం పాట శనివారం మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు గుండాల ప్రత్యేక అధికారి ఎస్ వి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే సంత వేలంపాటలో పాల్గొనేవారు ఈ నెల 30న ఉదయం 11 గంటలకు గుండాల గ్రామపంచాయితీ నందు హాజరుకావాలని తెలిపారు. ఈ వేలం పాటలో ఆసక్తిగల యస్‌టి కులానికి చెందినవారు పాల్గొనాలని తెలియజేసారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**కొణిజర్ల,మార్చి29,ప్రభాతవార్త:**
యేసుక్రీస్తు ప్రపంచ మానవాళి పాపముల నుండి రక్షించుట కొరకు భూమి మీద మానవుని పోలికగా జన్మించి మనుషులందరూ ఏ విధంగా రక్షింపబడాలి. ఏ విధంగా జీవించాలనే అనే గొప్ప సంగతులను తన బోధనల ద్వారా అందించి చివరికి సిలువ మరణం పొందిన క్రీస్తు చనిపోయిన రోజును, ప్రపంచవ్యాప్తంగా పవిత్రమైన గుడ్‌ఫ్రైడే వేడుకను, శుక్రవారం క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనల మధ్య జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులకు అత్యంత పవిత్రమైన రోజును గుడ్‌ఫ్రైడే వేడుక చాలా ప్రాముఖ్యమైంది. వివిధ గ్రామాల్లో ఆర్‌సిఎం విచారణ పరిధిలో ఉన్న సింగరాయపాలెం, గుబ్బగుర్తి, అంజనాపురం, లక్ష్మీపురం, రత్నాపురం, తనికెళ్ల, తుమ్మలపల్లి, గోపవరం, పెద్దగోపతి, చిన్న గోపతి, దుద్దుపూడి తదితర గ్రామాల నుండి ప్రజలు, క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో సిలువ మార్గంలో పాల్గొని తమ భక్తిని చాటు కున్నారు. కొనియాడారు. క్రైస్తవ బోధకులు మత కన్యాస్త్రీలు ఉదయం నుండి సాయంత్రం వరకు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. 2వేల సంవత్సరాల క్రితం యేసుక్రీస్తు మానవాళి పాపప్రక్షాళనకైసిలవపై మరణించిన రోజును క్రైస్తవ సోదరులంతా కన్నీటిపర్యంతంతో వారు త్యాగాలను స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలను పాటిస్తూ ప్రార్ధనలో నిమగ్నం పాటిస్తూ ప్రార్ధనలో పాల్గొన్నారు. 40 రోజులు పాటు ఉపవాస దీక్షను పాటించినటువంటి క్రైస్తవ భక్తులు ఈరోజు నుండి ఉపవాస దీక్షను విరమించి క్రీస్తు పునరుద్దానుడై లేచి పరలోకమునకు అధిరోహనుడవుతున్న ఈస్టర్ వేడుకను ఆదివారం ఘనంగా జరుపుకోనున్నారు. మండలంలోని గుబ్బగుర్తి సమీపంలోని గుట్ట వద్ద క్రీస్తు సిలువ మార్గం కార్యక్రమాన్ని పెద్దఎత్తున క్రైస్తవ భక్తులు ప్రదర్శనగా చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ భక్తులకు చిన్నలు, పెద్దలు, వృద్ధులు అన్ని వర్గాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రైస్తవ పెద్దలు మత బోధకులు ప్రత్యేకమైనటువంటి చర్యలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ ఫాదర్లు, సిస్టర్లు, క్రైస్తవ భక్తులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావం దినోత్సవం



చర్ల ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు రైతు క్లబ్ ఛైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావవు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబాపూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా 1982లో తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి చర్ల ప్రభుత్వ వైద్యశాలలో సుమారు 100 మంది ఇన్‌పేషెంట్స్, ఔట్ పేషెంట్స్‌కు పండ్లు పంపిణీ చేశారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకలో బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం పార్టీ, ఐటీసీ పీఎస్పీడీస్ టీఎన్‌టియుసి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 42వవ ఆవిర్భావ దినోత్సవాన్ని జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రుల ఆరాధ్య ధైవం తెలుగు చలనచిత్రం పరిశ్రమలో అగ్ర నటుడుగా తెలుగు ప్రజల ఆదరాభిమానాలు పొందిన ఎన్టీ రామారావు తెలుగు ప్రజల రుణం తీర్చుకోవాలని ఏకైక లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి అప్పటి కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కీలు బొమ్మలుగా చేసి ఫెడరల్ స్ఫూర్తిగా విరుద్ధంగా ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల అణిచివేతకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగడుతూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెగులు ప్రజల కనీస అవసరాలు కూడు, గుడ్డ, నీడ, విద్య, వైద్య అవసరాలు తీర్చుటకు తెలుగు రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం తెలుగుదేశం పార్టీ దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. అందులో భాగంగానే వృద్ధాప్య పెన్షన్ పక్కా గృహ నిర్మాణం రూ. 2కే కిలో బియ్యం పేద ప్రజలకు చేనేత వస్త్రాలు, ఉచిత విద్యుత్ రైతులకు, మహిళలకు ఆస్తిలో సగభాగం, ప్రజల వద్దకే పాలనలో భాగంగా మండల వ్యవస్థను తీసుకురావడం లాంటి ఎన్నో సంస్కరణలను తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎన్టీ రామారావు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్టీయుసి ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ, ఐటీసీటిఎన్‌టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, మహబూబాబాద్ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కంచేటి వెంకటేశ్వర్లు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సత్యనారాయణ, తెలుగుదేశం మండల నాయకులు రమేష్, సుబ్బారావు, తెలుగు యువత బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు నెట్టెం భాస్కర్, టిఎన్‌టియుసి నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న అరుణాచలంలో ఫోటోలు దింపేందుకు వేలంపాటలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచలం క్షేత్రంలో ఆలయ ప్రాంగణంలో ఉన్న





విగ్రహాల వద్ద భక్తులను ఫోటోలు దింపేందుకు, ఫోటోలు తీసిన వెంటనే ప్రింట్ రూపంలో వారికి అందించేందుకు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఉదయం 10 గంటలకు నర్సాపురం దేవాలయంలో వేలంపాటల్లో పాల్గొనాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులకు సెల్‌ఫోన్‌లను అనుమతి ఉంటుందని, వారి ఫోన్‌లలో ఫోటోలు తీసుకోవచ్చునని, ప్రింట్ రూపంలో కావాలంటే ఈ వేలంపాటలు పాడే పాటదారుడు వద్ద ఫోటోలు తీసుకోవాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## రైతులకు పట్టుబడ్డ దొంగలు -దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని క్లసర్ మిల్లు సమీపంలో దొంగలు హల్చల్ చేశారు. గతంలో రైతులకు చంఎదిన మోటర్లు పలు పరికరాలు పట్టుకెళ్లిన దొంగలు దొరకకుండా పోయారు. ఈ క్రమంలోనే గురువారం అర్ధరాత్రి గ్రామ చివర ఉన్న క్లసర్ మిల్లు వద్ద నలుగురు దొంగలు ట్రాలీ వాహనంలోకి దొంగతనంగా హెవీ జనరేటర్ ఎక్కిస్తున్న క్రమంలో బూర్గంపహాడ్ గ్రామ రైతులకు ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. వారికి దేహశుద్ధి చేసి అర్ధరాత్రి పోలీసులకు అప్పగించారు.

## టికెట్ రాకపోతే మాలాల మీద ఏడవటం సబబు కాదు



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

బీజేపీతో పొత్తులో ఉండి కాంగ్రెస్ పార్టీలో టికెట్ అడగటం అనేది సరైన పద్ధతి కాదని జాతీయ మాల మహానాడు, మూలల ఐక్యవేదిక, రాష్ట్ర కన్వీనర్ దామల్ల సత్యం, జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టికెట్ రాకపోతే మాలాల మీద ఏడవటం సబబు కాదని, అతి మీకు తగదని అన్నారు. మాలల జనాభా తక్కువ ఉన్నదంటూ తప్పుడు లెక్కలతో మాలలకు సీటు కేటాయిచోద్దంటూ వినతి పత్రాలు ఇస్తున్నరాని, మాలల జనాభా 18 లక్షలు అని ఎవరు చెప్పారని, ఏమన్నా లెక్కలు ఉంటే చూపెట్టండని ప్రశ్నించారు. ఎప్పటి నుండో మాలలు కాంగ్రెస్ పార్టీని భుజాని కెత్తుకొని మోస్తున్నారని, అలాంటి మాలలకు సీట్లు కేటాయించడం న్యాయబద్ధమైనదేనని వారు తెలిపారు. ఇకనైనా ధోరణి మార్చుకొని దళిత జాతుల ఉద్ధరణకై, రిజర్వేషన్స్ పెంపుకోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పన కోసమే మాలలు ముందుండి చేసే పోరాటల్లో కలిసి రావాలని వారు సూచించారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## కావిడగుండ్లలో ప్రజాపంధా సమావేశం



అశ్వారావుపేట రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కావిడగుండ్ల గ్రామంలో శుక్రవారం సిపిఐఎంఎల్ ప్రజాపంధా మాస్‌లైన్ సమావేశాన్ని నిర్వహించారు. వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజాపంధా మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. మతోన్మాద శక్తులను ప్రేరేపిస్తున్న బిజెపి మూడోసారి అధికారంలోకి రావడానికి చూస్తుందని కావున ఈ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం చిన్న లక్ష్మి, జెడ్డి బుచ్చయ్య, కంగాల పెద్ద వంగరావు, భీమరాజు, పోతురాజు, గోపాలరావు, సావిత్రి, లక్ష్మణరావు, ముత్యాలు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం



అశ్వారావుపేట రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను శుక్రవారం పేరాయిగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు చిత్రసీమలో అగ్రగామిగా ఉండి నా తెలుగు ప్రజలకు ఏదో ఒకటి చేయాలని సంకల్పంతో పార్టీ స్థాపించి తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి బిసిలకు ఎస్సీ, ఎస్టీలకు మైనార్టీలకు పెద్ద పీట వేశారని అన్నారు. పేదల కోసం ఎన్నో బృహత్కర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, అంకోలు వెంకటేశ్వరావు, నర్రా రాకేష్, బ్రహ్మేంద్రరావు, పోతురాజు నాని, సత్తిబాబు, ఉదయ్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుక



అశ్వారావుపేట రూరల్, మార్చి 29ప్రభాతవార్త:

అశ్వారావుపేట మండల వ్యాప్తంగా గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చి, గుడ్‌న్యూస్ వద్ద చర్చి, యోహాను ప్రార్తనామందిరం, సియోను ప్రార్థనామందిరం ప్రార్థనామందిరాల్లో ,ఊట్లపల్లి, అచ్యుతాపు రం, తిరుమలకుంట, మామిళ్ళవారిగూడెం, పాపిడిగూడెం, వినాయక పురం, నారాయణపురం, మల్లాయిగూడెం, ఆసుపాక చర్చిల్లో ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు, గీతాలను ఆలపించారు. మతబోధకులు గుడ్‌ఫ్రైడే విశిష్టితను వివరించారు. శిలువతో ప్రదర్శనలు చేశారు.

# గురువుల సహకారంతోనే ఈ గుర్తింపు...

## అంకితభావంతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు-సన్మాన గ్రహీత పీఆర్వో విజయ్‌కుమార్

**కారేపల్లి,మార్చి 29, ప్రభాతవార్త :** తనకు విద్య నేర్పిన గురువుల సహకారంతో ఈ గుర్తింపు లభించిందని ముఖ్యమంత్రి పీఆర్వో దూదిపాళ్ళ విజయభాస్కర్ అన్నారు. మండల కేంద్రమైన సింగరేణి మండల కేంద్రమైన వైఎస్ఎస్ గార్డెన్‌లో శుక్రవారం మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పీఆర్వో దూదిపాళ్ళ విజయకుమార్‌కు ఆత్మీయ సన్మానాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహిత విజయ్‌కుమార్ మాట్లాడుతూ.... సింగరేణి మండలంలోని ఒక చిన్న గ్రామంలోని రైతు కుటుంబానికి చెందిన వాడినని, సాధారణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిగానే తన విద్యాభ్యాసం ప్రారంభమైందని అన్నారు. పాఠశాలలో చదివే సమయంలో తనకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు దామోదర్‌రెడ్డి, కమల అనే ఉపాధ్యాయులు విద్యతో పాటు సమాజం పట్ల సానుకూలమైన దృక్పథాన్ని నేర్పారని, వారు నేర్పిన విధానమే నేడు ఈ స్థానంలో నిలబెట్టిందన్నారు. సరైన వసతులు లేక కష్టంగానే విద్యాభ్యాసం సాగిందన్నారు. తల్లిదండ్రులు తన విద్యాభ్యాసం కోసం ఎంతో కష్టాలను ఒర్చుకున్నారని అన్నారు. డిగ్రీ పూర్తయిన తర్వాత జర్నలిజం పరీక్ష అనాసక్తిగానే రాశానని, అనుకోని విధంగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించానని ఆ రంగం వైపు ఆసక్తి లేని సమయంలో సింగరేణి గ్రామానికి చెందిన నాటి పాత్రికేయుడు, ప్రస్తుత మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, స్థానిక డాక్యుమెంట్ రైటర్ గంగరబోయిన యాదగిరిలు తనను జర్నలిజం వైపు మళ్ళే విధంగా తనను మానసికంగా మార్చి వేశారన్నారు. వారి మాటలతో జర్నలిజం వైపు అడుగులు వేసిన సుమారు 2సంవత్సరాల పాటు



ఇబ్బందికరంగానే పనిచేశానన్నారు. కాలక్రమేణ చేసే పనిలో పూర్తి స్థాయి నిబద్ధతగా, క్రమశిక్షణతో పనిచేయడం అలవర్చుకున్నారన్నారు. అటువంటి నిబద్ధత వల్లే ఒకే సంస్థలో 17సంవత్సరాలు పనిచేసి సంస్థ మన్ననలు పొందానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పీఆర్వోగా నియామకం ఆయన తర్వాత ఏ సమయంలోనైనా తిరిగి విధులలో చేరే విధంగా అప్పటివరకు పనిచేసిన సంస్థ యాజమాన్యం అవకాశం కల్పించిందని ఇది కేవలం నిబద్ధతతోనే పనిచేయడంతోనే సాధ్యమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనకు గుర్తింపు ఇచ్చి మంచి అవకాశం కల్పించారన్నారు. సింగరేణి అంటే రాష్ట్ర మొత్తం బొగ్గు గనులుగా గుర్తింపు ఉంది. కాని సింగరేణి అంటే ఊరుగా గుర్తించడం లేదన్నారు. ఈ ప్రాంతంలో ప్రతి వ్యక్తి తమ ఊరి పేరును సింగరేణిగా రాష్ట్రానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మూలాలను మర్చిపోకుండా గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. సింగరేణి మండలంలోని అనేక సమస్యలను ఈ కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు తన దృష్టికి తీసుకుని వచ్చారని వాటన్నింటిని తన శక్తి వంచన లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.... రాబోయే



కాలంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం సమావేశానికి హాజరైన ప్రముఖులు, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కాగా విజయ్‌కుమార్ తల్లిదండ్రులు దూదిపాళ్ళ భాస్కర్‌రావు, కళావతి దంపతులను కమలాపురం గ్రామస్తులతో పాటు పలువురు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు వెంకటాచారి ముగింపు ప్రసంగం చేస్తూ ప్రెస్‌క్లబ్ పిలుపు మేరకు కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు ఇమ్మడి రమాదేవి, పెద్దబోయిన ఉమాశంకర్, ప్రముఖ వైద్యులు సామినేని రాఘవులు, ఉసిరికాయలపల్లి కోటమ్మ, మైసమ్మ ఆలయ ఛైర్మన్ పరస పట్టాభి రామారావు, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బాబుమియా, సిహెచ్ వెంకటేశ్వర్లు, మండల పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు, అనంతరపు వెంకటాచారి, కొత్తూరి శ్రీనివాస్, పాలిక శ్రీను, తేళ్ళ శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, దమ్మాలపాటి కృష్ణ, చిన్ని ప్రవీణ్‌కుమార్, ముక్క వెంకటేశ్వర్లు, గూడెల్లి శ్రీనివాసరావు, జంగా నరేష్, కందుల ప్రసాదరావు, బాదావత్ రాము, బానోత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ప్రతి ఒక్కరూ సత్యమార్గాన్ని అలవర్చుకోవాలి...



**కారేపలి, మార్చి 29, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ సత్యమార్గాన్ని అలవర్చుకోవాలని ప్రభు యేసు మందిరం ఫాస్టర్ పురుషోత్తం జిల్లా ఫాస్టర్ సంఘం నాయకులు తన్నీరు మధుసూదన్‌రావు పేర్కొన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో గల ప్రభు యేసు మందిరం నందు శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి, త్యాగాలను క్రైస్త సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన 7మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంతవరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఏలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ నేత ఐలయ్య కాంగ్రెస్‌లో చేరిక



**కారేపల్లి,మార్చి 29, ప్రభాతవార్త :** సింగరేణి మండల సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ సొసైటీ డైరెక్టర్ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ అడ్డగోడ ఐలయ్య శుక్రవారం వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఐలయ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... ఐలయ్య మండలంలో సీనియర్ నాయకులని వీరి సేవలు కాంగ్రెస్ పార్టీకి ఉపయోగకరమని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, కార్పొరేషన్ ఛైర్మన్ సత్యం, టీపీసీసీ సభ్యులు సీతారాములు, ఏన్కూరు సొసైటీ ఛైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కారేపల్లి మండల సొసైటీ డైరెక్టర్ బానోతు హీరోలాల్, గుగులోత్ చింటూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వయస్సు చిన్నది... మనస్సు పెద్దది...

### పుట్టినరోజున పండ్లు పంపిణీ చేసిన చిన్నారి



**కారేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త :** పుట్టినరోజు అనగానే కేక్ కట్ చేయాలి... ఫ్రెండ్స్‌కు చాకెట్లు పంచాలి... ఇలాంటి అనేక కార్యక్రమాలు చేయాలనుకుంటారు. ఇక్కడ సింగరేణి గ్రామానిఇక చెందిన చిన్నారి బన్విత శ్రీ వినూత్నంగా తన పుట్టినరోజు వేడుకలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసింది. సింగరేణి గ్రామానికి చెందిన గంగరబోయిన మురళి, సునీతా దంపతుల చిన్న కుమార్తె బన్వితశ్రీ శుక్రవారం పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసింది. చిన్నారి తన బాబాయి గంగరబోయిన సాయి పూర్ణరావు, అక్క దర్శినిశ్రీతో కలిసి పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేయాలని ఆకాంక్షించింది. వెంటనే వారి సహకారంతో ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేసింది. యూకేజీ చదువుతున్న చిన్నారి పుట్టినరోజు వేడుకలను ఇలా సామాజిక కోణంలో చేసుకోవడం పట్ల అక్కడ చిన్నారి వయస్సు చిన్నది.... కాని మనస్సు మాత్రం పెద్దది... అంటూ పలువురు బన్వితశ్రీని అభినందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



**కారేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త :** రైతులకు ఎరువుల దుకాణాల డీలర్లు ఎమ్మార్పీ ధర కంటే అధనంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వైరా ఏడీఏ టి కరుణశ్రీ అన్నారు. మండలంలోని పలు ఎరువుల దుకాణాలలో శుక్రవారం మండలంలోని వైరా డివిజన్ ఏడిఏ టి కరుణశ్రీ తనిఖీలు చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా మండలంలోని 5షాపుల్లో తనిఖీలు చేయడం జరిగిందన్నారు. గడువు తీరిన పురుగు మందులు విక్రయించిన చర్యలు ఉంటాయన్నారు. నిషేధిత పురుగు మందులు ఎవ్వరూ అమ్మొద్దని, అలా ఎవరైనా అమ్మినట్లు తెలిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. డీలర్లు తప్పనిసరిగా పీవోఎస్ మిషన్ ద్వారా, ఆధార్ కార్డు ద్వారా మాత్రమే లావాదేవీలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి కె ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :** కామేపల్లి మండలంలో గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు శుక్రవారం అత్యంత భక్తి శ్రద్దలతో ఉపవాసాలతో నిర్వహించారు. లోకరక్షకుడైన యేసుక్రీస్తు మానవాళి పాప విమోచనకై 33వ,యేట శిలువపై సజీవ మరణంను పొందడంను పురస్కరించుకుని గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు సాంప్రదాయబద్దంగా ఉపవాసాలతో విషాద వదనంతో నిర్వహించడం జరిగింది.ప్రధాన కార్యక్రమం కొత్తలింగాల బాలయేసు మందిరం,కామేపల్లిలోని సిఎస్ఐ,గోపాలపురం నిరీక్షణ ప్రార్ధన మందిరం,కల్వరి గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలలో జరిగింది.క్రైస్తవ సోదరులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడం జరిగింది.ప్రార్ధనలకు హాజరైన క్రైస్తవ సోదరులకు వివారణ గురువులు మ్యారియో, ఫాస్టర్లు ప్రతాప్,ఎన్నమాల శ్యాంసుందర్,ఫాస్టర్ జెల్లా దేవమణి,మేరీ గుడ్‌ఫ్రైడే ప్రాముఖ్యతను వివరించి క్రీస్తు సందేశాన్ని ఇచ్చి చైతన్యపరచడం జరిగింది. ఈ వేడుకల్లో సంఘపెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, తిప్పారపు సుందర్‌రావు,అంతోటి అచ్చయ్య, దొడ్డిగర్ల సుందరం,ఎన్నమాల దానియేలు,ఆర్.రాంమూర్తి,జల్లి శాంతమ్మ, జల్లి రాములు,గంట మోషె,మేరీ,శ్యామ్, జల్లి వెంకన్న, ఎన్నమాల సుశీల, కాళంగి చెలమయ్య,వై.జ్ఞానమ్మ, బి.జీవరత్నం, దోమల బాలశౌరి, సరస్వతి,నిర్మల,పద్మ,మందుల అనిల్, నూకల కుమారి,హెచ్చు రాంబాబు, జముల్లమ్మ, సుల్తో చన, ముత్తమ్మ, గుండ్ల రమేష్,గుండ్ల సుధా కర్,నంద్రు వెంకన్న,హెచ్చు నాగరాజు, ఫాస్టర్లు దొడ్డిగర్ల ప్రభుదాసు,జాన్సన్

# తెలుగుదేశానికి పూర్వ వైభవం తీసుకొద్దాం

## 42 పార్టీ ఆవిర్భావ వేడుకల్లో దేశం నాయకులు



*సత్తుపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:*
తెలుగుదేశం వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి మసీదు రోడ్డులోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆవిర్భావ వేడుకలు దేశం నేతలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీ రామారావు విగ్రహానికి, కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి దేశం నాయకులు ఘనంగా నివాళ్లు అర్పించారు. అనతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్టీ రామారావు ఆ నాడు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి ఏడాది ముగియకముందే చరిత్రగల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్టానికే ముఖ్యమంత్రి అయినటువంటి ఎన్టీ రామారావు భారతదేశంలో పాటు ప్రపంచ నలుమూలలా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. ఆనాడు తెలుగు దేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పరిపాలన సౌలభ్యం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి కె.జి బియ్యం రూ. 2 లకు, ప్రజలకు వద్దకు పాలన, మండలీక వ్యవస్థలతో పాటు ఎన్నో ముఖ్యమైనటువంటి పనులు చేసి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీరామారావు అని ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు అన్నారు. ఈ ఆశయం కోసం పార్టీని స్థాపించారో వచ్చే ఎన్నికలో పార్టీని పూర్వ వైభవంలోకి తీసుకొచ్చి ఎన్టీఆర్ ఆశయాలు నెరవేరుద్దామని నేతలు పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, తల్లాడ, సత్తుపల్లి మండలాల్లోని దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిమ్మిడి రాంబాబు, మల్లూరు మోహన్, రాచర్ల మోహన్‌రావు, చంద్రశేఖర్, ఉండవల్లి శ్రీకాంత్, చల్లగుల్ల అప్పారావు, ధార ప్రసాద్, బొంతు భాస్కర్‌రావు, బొంతు విజయలక్ష్మి మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి ఆశీర్వాదాలు, పరామర్శలు





*కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త*
సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం కల్లూరు మండలంలో పర్యటించి పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పుల్లయ్య బంజర్ రోడ్డులో గల పెద్దబోయిన శ్రీను మనుమరాలి బారసాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***గృహ ప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు...***

ఎమ్మెల్యే రాగమయి ఆదేశాల మేరకు యాపాల అప్పారావు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు పసుమర్తి చందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్, తోట సుబ్బారావు, పసుపులేటి శ్రీను, నోటి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సాంబ, నల్లగట్ల కిషోర్, బొల్లం ఉపేంద్ర, బొడ్డు తిరుపతిరావు, ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు పాల్గొని ఆశీర్వదించారు.

పరామర్శ...

కల్లూరు మేజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ మైనార్టి నాయకులు తురాబ్ అలీ సోదరుడు షేక్ జానిమియా ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకోగా విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాయ్‌పూర్ పెద్ద చెరువు పాస్‌పుస్తకాలపై విచారణ జరిపించండి

**- సర్వే నిర్వహించి భూములను స్వాధీనం చేసుకోవాలి**

**- ఆర్డీఓకు ఆయకట్టు రైతుల ఫిర్యాదు**



*కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త*
కల్లూరు మండల పరిధిలోని పాయ్‌పూర్ పెద్ద చెరువు ముంపు భూములలో అక్రమంగా పాస్‌పుస్తకాలు పొందిన రైతులపై పాస్‌పుస్తకాలు జారీచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పాయ్‌పూర్ చెరువు ఆయకట్టు రైతులు కోలేటి శ్రీను, గజ్జల కృష్ణయ్య, ఎన్. వీరన్న, నుంసావత్ చందు, రాములు, ధరావత్ రామకృష్ణ, నునావత్ అమ్రు, ధరావత్ రాంబాబు, నుంసావత్ నాగులు తదితరులు కల్లూరు ఆర్డిఓకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పాయ్‌పూర్ చెరువు ఆయకట్టు రైతులు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ చెరువు ఆక్రమణ విషయంపై ఆర్డిఓకు ఫిర్యాదు చేశామన్నారు. పాయ్‌పూర్ పెద్ద చెరువు ముంపు గురయ్యే లోతట్టు భూములకు అక్రమంగా పట్టాలు చేయించుకుని, పాస్‌పుస్తకాలు పొందిన రైతులు అదే చెరువు మట్టి త్రవ్వి భూముల ఎత్తు పెంచుతున్నారని అదే విధంగా చెరువుకు మూడు వైపుల నుండి కట్టలు పోయడం వలన చెరువు నానాటికి కుసించుకుపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పాయ్‌పూర్ పెద్ద చెరువు కు సంబంధించిన సుమారు 70 ఎకరాలకు పైగా అక్రమార్కుల ఆధీనంలో ఉందని రైతులు స్పష్టం చేశారు. వెంటనే సర్వే నిర్వహించి చెరువుకు సంబంధించిన భూమిని అక్రమార్కుల నుండి స్వాధీనం చేసుకుని, అక్రమ పద్ధతుల ద్వారా పహాణిలో, ధరణిలో నమోదైన పొందిన పాస్‌పుస్తకాలను వెంటనే రద్దు చేయాలని రైతులు ఆర్డిఓను కోరారు.

# ఆర్అండ్‌బి డిఏఓకు మాతృవియోగం

*తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త*
కొత్తగూడెం ఆర్అండ్‌బి డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ యాచవరపు సురేందర్‌రెడ్డికు మాతృ వియోగం కలిగింది. ఆమె తల్లి యాచవరపు సుశీలమ్మ (75) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. మరణ వార్త తెలియగానే మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌తో పాటు పలువురు ఆర్అండ్‌బి అధికారులు, పలువురు పాత్రికేయులు సుశీలమ్మ పార్థీవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు.






**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి





*కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త*
కల్లూరు పట్టణ పరిధిలోని ఆర్సిఎం చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు మెయిన్ రోడ్డులో యేసు ప్రభువు పాదయాత్రలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని యేసు ప్రభు సిలువ మోసి, ప్రభువు ప్రార్ధనలో పాల్గొని, యేసు వాక్యం తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పసుమర్తి చందర్‌రావు, పాపబత్తిని నగేష్, దారా రంగా (కాంగ్రెస్ రంగా), భూక్యా శివకుమార్ నాయక్, తోట సుబ్బారావు, బానోతు వంశీ, తురాబ్ అలీ, దామాల రాజు, గోపిరెడ్డి, ఆళ్ళకుంట నరసింహారావు, బాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, ఇస్మాయిల్, వైకుంఠ శ్రీనివాసరావు,దామాల సురేష్, కె. బాల నాగేశ్వరరావు, ఎస్‌కె. మైబు, ఉస్మాన్, యాసా శ్రీకాంత్, బొప్పన శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

## - సిలువ మోసిన ఎమ్మెల్యే రాగమయి





*తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త*
తల్లాడ మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్ నుండి సిలువ వద్ద జరిగిన ప్రార్ధనల్లో రంగాపురం, అంబేద్కర్ నగర్, పినపాక గ్రామాలకు చెందిన క్రైస్తవ సోదరులు పాల్గొనగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గుడ్ ఫ్రైడే సందర్భంగా మాట్లాడుతూ తమను ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ యేసు క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని కోరారు. అనంతరం మర్సకట్ల బాబురావు గృహంలో ఎమ్మెల్యే తేనేటి విందుకు హాజరు కాగా కుటుంబ సభ్యులు ఆమెను సన్మానించారు. అనంతరం స్థానిక ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో చర్చి నుండి బయలుదేరి రింగ్ రోడ్డు వద్దకు సిలువ మోసుకుంటూ హాజరు కాగా ఎమ్మెల్యే సిలువ మోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, వడ్డే రామారావు, బొల్లెద్దుల, పగడాల లచ్చిరెడ్డి, పైడిపల్లి రవి, తాళ్ల జోసెఫ్, మారెళ్ల మల్లికార్జునరావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గొడుగునూరి లక్ష్మిరెడ్డి, మూకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్రాస్ తెలుగు విశ్వ విద్యాలయం నుండి కృష్ణారావుకు ఆహ్వానం

*కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :*
మద్రాస్ తెలుగు విశ్వ విద్యాలయం 60వ,వార్షికోత్సవం సందర్భంగా వచ్చే నెల 5న క్రోధి నామ ఉగాది కవి సమ్మేళనం, తెలుగు సాహిత్య గోష్ఠి నిర్వహించనున్నారు. .మంద్రాస్ తెలుగు విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్‌విస్తాలి శంకర్‌రావు, డాక్టర్ వసుందరాదేవిల ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, సాహితీ సదస్సులు జరుగుతాయి. కవి సమ్మేళనంకు ప్రముఖ కవి, ఫార్మసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావుకు నిర్వాహకుల నుండి శుక్రవారం ఆహ్వానం లభించింది.

# సందిగ్ధంలో సాదా బైనామాలు... ఆందోళనలో రైతులు

**-మండలంలో 7,100 దరఖాస్తులు**

**-పట్టాల కోసం రైతన్నలు ఎదురు చూపులు**

*నేలకొండపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారడంతో సాదాబైనామాల ప్రక్రియ సందిగ్ధంలో పడింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయదల్చిన సాదా బైనామాల ప్రక్రియను ప్రస్తుత రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం యధాతధంగా కొనసాగిస్తుందా లేదా అనే విషయమై రైతులలో ఆంధోళన నెలకొంది. అసలు, సాదా బైనామా ప్రక్రియను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందా... అనే సందేహాలతో రైతులు ఎదురుచూస్తున్నారు. సాదా బైనామా భూములకు రిజిస్ట్రేషన్ పట్టాలు ఇస్తామని ప్రకటించిన గతంలోని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆతర్వాత పట్టాల ఊసు మరిచి పోయింది. దీంతో ధరఖాస్తులు స్వీకరించి మూడున్నరేళ్ళు అవుతున్నా నేటికి వీటిపై ప్రస్తుత ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రైతాంగం ఆంధోళన వ్యక్తం చేస్తోంది. 2014 జూన్ లోపు భూమి కొనుక్కొని, రిజిస్ట్రేషన్



చేసుకోకుండా బాండ్ పేపర్లు, స్టాంప్ పేపర్లు, తెల్ల కాగితాల పై పెద్దల సమక్షంలో అగ్రిమెంట్లు చేసుకున్న వారి సాదా బైనామాలను రిజిస్ట్రేషన్ చేసేలా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నరేళ్ళ క్రితం అవకాశం ఇచ్చింది. దీంతో రైతులు మీసేవ సెంటర్లో ఫీజులు కట్టి ధరఖాస్తు చేసుకున్నారు. మండలంలో సాదా బైనామాల కోసం మొత్తం దాదాపు 7,100 మంది రైతులు ధరఖాస్తులు

చేసుకున్నట్లు తెల్సింది. అయితే, ఈ ధరఖాస్తులు చేసుకుని ఏళ్ళు గడుస్తున్నా నేటికి పట్టాలు రాకపోవడంతో రైతులకు ఎదురు చూపులే మిగిలాయి. దీంతో భూమి ఉన్నా రైతుబంధు రాక కొందరు, ఉన్న భూమిని అమ్ముకోలేక ఇంకొందరు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తొలిసారి 2016లో సాదా బైనామాతో ఒప్పందం చేసుకున్న రైతులకు తహసీల్దార్ కార్యాలయంలో ఉచితంగా పట్టా మార్పిడి చేసి అట్టి భూముల పై హక్కులు కల్పించింది. సాదా బైనామాల ద్వారా భూముల పట్టాలు రాక పోవడంతో ప్రభుత్వ పథకాలు రైతులు పొందలేక పోతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు, రైతుభీమా పథకాలు, అదే, విధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పిఎం కిసాన్ యోజన పథకాలు సాదా బైనామా భూములకు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సాదా బైనామాల పై ప్రత్యేక దృష్టి సారించి రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు అందచేయాలని రైతులు వేడుకుంటున్నారు.

***-ప్రస్తుతం ఎన్నికలకోడ్ అమలులో ఉంది***

***-నేలకొండపలి ్ల మండల తహసీల్దార్ గౌరిశంకర్ వెల్లడి***

ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని, దీని పై తానేమి మాట్లాడనని నేలకొండపల్లి మండల తహసీల్దార్ కే.గౌరీశంకర్ స్దానిక 'ప్రభాతవార్త'కు తెలిపారు. వెబ్సైట్ లింక్ లేదని ఆయన ముక్తసరిగా సమాధానం చెప్పారు.

# ఘనంగా తెలుగు దేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బోనకల్, మార్చి 29, ప్రభాతవార్త*

తెలుగు దేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను మండల కేంద్రంలోని పాత తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారఆవు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలనే నినాదంతో ఆ నాడు రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులకు వ్యతిరేకంగా 1982వ సంవత్స రం మార్చి 29న తెలుగు దేశం పార్టీని స్థాపించి కేవలం 9నెలల్లోని అధికారం చేపట్టి ఎన్నో విన్నూతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత ఎన్టీఆర్కే దక్కుతుందన్నారు. కిలో రెండు రూపాయలకే



బియ్యం, ప క్కా గృహాలు, జనతా వస్త్రాలు రైతులకు తక్కువ ధరకే కరెంట్, మహిళలకు ఆస్తిలో సగం హక్కు, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకు వచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు మహిళలకు రాజకీయంగా ప్రవేశం కల్పించి చట్ట సభల్లో పంపించిన ఘనత తెలుగు దేశానికి దక్కుతుంన్నారు తెలుగు వారి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల వ్యాపింప చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ అని తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీ పేదల ప్రజల కోసం పని చేస్తుందన్నారు ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో తెలుగు దేశం పార్టీ పొత్తు కోసం అనేక పార్టీలు పాకులాడుతున్నాయని అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు దేశం పార్టీ పేదల కోసం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సాదినేని హనుమంతరావు, తెలుగు యువత కారర్యదర్శి మైనేని రవికుమార్, తెలుగు దేశం నాయకులు బంధం అనిల్ కుమార్, గంగుల శ్రీనివాసరావు, మండేపూడి గోర్కె, సూర్యదేవర రమేష్, రావూరి మంగయ్యు, ఎస్కె.ఖాసీం సాహెబ్, కన్నెపోగు రవీంద్ర, తాత శ్రీనివాసరావు, మామిళ్ల కొండల రావు, చావా సురేష్, పులగం హనుమంతరావు, పంజిదాసు, మేడిపల్లి శ్రీనివాసరావు, రాచబంటి నవీన్, ఎస్కె.నాగులు, గౌరాజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శిలువను మోసిన విచారణ గురువులు మ్యారియో

**కొత్తలింగాల బాలయేసు మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు**

*కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం కొత్తలింగాల బాలయేసు మందిరం ఆధ్వర్యంలో విచారణ గురువులు రెవ.రెండ్ మ్యారియో నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన జీసస్ బహిరంగ సజీవ శిలువమార్గం కార్యక్రమం విజయవంతం అయింది. మానవాళి పాప విమోచనకై జీసస్ తన





33వ,సంవత్సరం శిలువపై సజీవ మరణంను పొందడంను పురస్కరించుకుని అత్యంత భక్తిశ్రద్దలతో కన్నీళ్ల పర్యంతంతో 12 స్ధావరాల మీదుగా గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహిస్తూ శిలువ మార్గంను నిర్వహించడం జరిగింది. శిలువను విచారణ గురువులు మ్యారియో, తిప్పారపు సుందం రావు తన భుజంపై జీసస్ వేషధారణతో మండు టెండలో మోయడం జరిగింది. తొలుత ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం శిలువ మార్గంను ఆరంభించడం జరిగింది. శిలువమార్గంలో క్రైస్తవ సోదరులు విరివిగా ఉ వ్ ఎా సా ల తో భాగస్వాములు కావడం జరిగింది. జీసస్ మానవాలి పాప విమోచనకై సజీవ మరణం పొందినందున ఆయన సందేశానికి అనుగుణంగా జీవించి పరలోక రాజ్యంను పొందాలని కోరడం జరిగింది. ఉదయం 11గంటలకు ఆరంభమైన ఈ యాత్ర మధ్యాహ్నం 2గంటలకు విచార వదనాల మధ్య ముగియడం జరిగింది. విచారణ గురువులు మ్యారియో జీసస్పాత్రను పోషించగా భట్టుల పాత్రను క్రైస్తవ సోదరులు పోషించడం జరిగింది. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, హెచ్చు రాంబాబు, మందుల అనిల్, నూకల కుమారి, జములమ్మ, సులోచన, ముత్తమ్మ, గుండ్ల రమేష్, గుండ్ల సుధాకర్, నంద్రు వెంకన్న, హెచ్చు నాగరాజు, చిప్పలపల్లి ప్రసాద్, పగిడిపల్లి శరత్కుమార్, హెచ్చు భాస్కర్, సగ్గుర్తి కోటేశ్వరరావు, వీరస్వామి పాల్గొన్నారు.

## పాలేరు




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

### మహిళల పై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలి



*నేలకొండపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:*

మహిళల పై జరుగుతున్న దాడులు, హింస, హత్యలు, అత్యాచారాలను ప్రభుత్వం వెటనే అరికట్టాలని నేలకొండపల్లి మండల ఐద్వా కమిటీ కార్యదర్శి బెల్లం లక్ష్మీ డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు ఐద్వా మండల కమిటీ సమావేశం సంఘం నాయకురాలు భూక్య జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బెల్లం లక్ష్మీ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కులాలు మద్య, మతాల మద్య ఘర్షనలు పెడుతూ ఓట్ల రాజకీయం చేస్తోందని ఆమె విమర్శించారు. మహిళల పోరాట ఫలితంగా సాధించుకున్న అనేక హక్కులను బిజేపి ప్రభుత్వం కాలరాస్తోందని ఆమె విమర్శించారు. మహిళల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయిని ఆమె ఆరోపించారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆమె అన్నారు. రానున్న కాలంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలంతా ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకురాలు ఎడవల్లి సైదమ్మ, మున్నంగి లక్ష్మీ, శ్యామలేటి పద్మ, నామవరపు అలివేలు, పుణ్యవతి, శ్యామలేటి వీరమణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



*నేలకొండపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్బావ దినోత్స వం వేడుకలు శుక్రవారం నేలకొండపల్లి నందు మండల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ జండాను టిడిపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ ఆవిష్కరించారు. టిడిపి పార్టీ వ్యవస్దాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టిఆర్ చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కొండబాల కరుణాకర్ మాట్లాడుతూ రాబోయే రోజులలో రాష్ట్రంలోను, జిల్లాలోను తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కార్యదర్శి నలమాసు మల్లయ్య, నాయకులు పావులూరి వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు, గోగినేని వెంకట సీతారామారావు, సూరపనేని రామకృష్ణ, నూక హనుమంతరావు, వీసం శ్రీనివాసరావు, మహేష్, తాటికొండ నాగేశ్వరరావు, మల్లంపాటి అప్పారావు, కోలేటి మస్తాన్, పాలడుగు కృష్ణప్రసాదు, పచ్చ సీతారామయ్య, తలశీల గోపాలరావు, వడ్డె యుగంధర్, చంద్రు రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

***కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:*** గుడ్ ఫ్రైడే సందర్భంగా జాయి లూసీ షలోమ్ చర్చిలో శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రీస్తు సందేశాన్ని చాటి చెప్పారు. అనంతరం ప్రార్ధనకు హాజరైన వారికి భోజనాలు ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం,మార్చి29, ప్రభాతవార్త:**
రానున్న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి శుక్రవారం సందర్శించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలన చేశారు.ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7సెగ్మెంట్ల వారిగా స్ట్రాంగ్ రూం, కౌంటింగ్‌రూమ్‌లు ఏర్పాట్లకు అధికారులకు సూచనలు చేశారు.కొత్తగా నియమిస్తున్న రెండో అంతస్తులో స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ రూంలు అనువుగా చూసుకోవాలన్నారు.స్టాంగ్ రూంలకు కిటికిలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు.భద్రతా పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.ఎండాకాలం దృష్ట్యా విదు య్‌త్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలన్నారు.ఆసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఫెన్సింగ్‌ను తిరిగి ఉపయోగించాలన్నారు. 7ఆసెంబ్లీ సెగ్మెంట్లు,పోస్టల్ బ్యాలెట్లకు గదులు సిద్ధం చేయాలన్నారు.25అగ్నిమాపక పరికరాలు ఇప్పటికి ఇక్కడే ఉన్నట్లు, అదనంగా కావాల్సిన వాటిని ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్‌రూమ్‌లకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎంపిడివోలను తమ తమ మండల పరిధిలో ఎన్నికల సంబంధ అన్ని ఏర్పాట్లపై బాధ్యత చేపట్టాలన్నారు.కేంద్రీకృత రిసెప్షన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించారు.ప్రవేశం నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు.పెద్ద సమూహాన్ని హ్యాండిల్ చేసే టాస్క్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఈవిఎంల రవాణాపట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రిసెప్షన్ కేంద్రంలో రెయిన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలన్నారు.ఈవిఎం తరలింపు సిబ ్బందికి సెగ్మెంట్‌ల వారిగా కోడ్‌తో టీషర్టులు ఇవ్వాలని సెగ్మెంట్ల పేరు వాటిపై ప్రింట్ చేయించాలన్నారు.ఏ సెగ్మెంట్‌కి వెళ్లే వారిని ఆ సెగ్మెంట్‌కి వెళ్లేలా ప్రవేశం దగ్గర స్టిక్కర్లు, రూట్ మ్యాప్‌లు తదితర అన్నింటిపై ఆయా సెగ్మెంట్‌కి కేటాయించిన రంగునే వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. శిక్షణకు సంబంధించి పిపిటి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్ ్శసురభి, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్‌సింగ్, యువరాజ్ శిక్షణ ఐపిఎస్ పి.మౌనిక, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్,ట్రాన్స్ కోఎస్ఇ సురేందర్, ఎస్టీసి ఎం.రాజేశ్వరి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ సిహెచ్.స్వామి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కమనీయం .. రమణీయం ..
# రామయ్య కళ్యాణం





**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహావాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# పోలీసుల అదుపులో జర్నలిస్టుపై దాడి నిందితులు

**క్రైం,మార్చి29,ప్రభాతవార్త:-**
ఖానాపురంహావేలి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ధంసలాపురం కొత్తకాలనీలో నివశిస్తున్న ఓ ప్రముఖ దినపత్రిక క్రైం రిపోర్టర్ నల్లిశ్యామ్‌పై కొందరు వ్యక్తులు దాడి చేసి హత్యాయత్నంకు పాల ్పడిన ఘటనలో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఇటీవల తన విధులు ముగించుకొని ఇంటికి వెళ్లుతున్న క్రమంలో కారుతో ఢీ కొట్టి గాయపర్చిన విషయం తెలిసిందే.ధంసలాపురం అండర్‌బ్రిడ్జి సమీపంలో గద్దెల ప్రవీణ్‌తో పాటు మరికొందరు కలిసి కారులో వచ్చి ఢీకొట్టిన సంఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో విచారించారు.జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు నగర ఏసిపి ఎస్వీ రమణమూర్తి చాకచక్యంతో నిందితులను కూసుమంచి సమీపంలో పట్టుకొని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఏసిపికి కేవలం గంటల వ్యవదిలోనే జర్నలిస్టు దాడిపై జరిగిన సమాచారం తెలుసుకొని నిందుతులను పట్టుకొని చేదించడంలో ఖానాపురంహావేలి సిఐ బాలకృష్ణ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పారిపోతున్న వారిని స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేశారు.దాడి ఘటనలో ధంసలాపురం ప్రాంతంలో స్థానికులు అప్రమత్తం కావడంతో జర్నలిస్టు శ్యామ్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.ఈ మేరకు ఖానాపురం స్టేషన్ ఎస్సై పెంటారి సంతోష్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు స్వీకరించిన అనంతరం ధర్యాప్తు అనంతరం కేసు నమోదు చేశారు.ఇది ఇలా ఉండగా శుక్రవారం నిందుతుల్ని న్యాయమూర్తుల సూచన మేరకు ఆరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టాల్సి ఉండగా పోలీసులు నోటిసులు జారీ చేసి విడుదల చేశారు.



# మాదక ద్రవ్యాల రవాణా నియంత్రించాలి

### రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా అవసరం
### సమస్యాత్మక గ్రామాల్లో తనిఖీలు
### చట్టవ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు
### పోలీస్ కమీషనర్ సునీల్‌దత్

**క్రైం ఖమ్మం,మార్చి29, ప్రభాతవార్త:**
ఎన్నికల ప్రవర్తనా నియామవళిని దృష్టిలో పెట్టుకొని మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించాలని తద్వారా రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా అవసరం ఆవశ్యకతను వివరిస్తూ జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇరురాష్ట్రాల సరిహద్దు అధికారులను సమన్వయం చేస్తూ పోలీస్ సమిష్టి కృషి సమాచారం మార్పిడి ఫ్రీఅండ్‌పేర్ ఎన్నికల్లో పారదర్శకతను పాటించాలని సూచించారు.జిల్లాల సరిహద్దులో అక్రమ రవాణా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ ప్రవేశ నిష్క్రమణ మార్గాల్లో సమస్యాత్మక గ్రామాల్లో తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు.సరిహద్దుల్లో పటిష్ట నిఘా పెట్టి అక్రమంగా తరలించే నగదు, మద్యం ఇతరత్రా సామాగ్రి సరఫరాపై నియంత్రణ అవసరమన్నారు.ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు సరిహద్దుల్లో హైవే పెట్రోలింగ్ మొబైల్ పెట్రోలింగ్ పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు పరస్పర సహాయ సహాకారాలు అందించాలని వివరించారు.పాత కొత్త దొంగలో నేరస్తుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇంటిలిజెన్స్ శాఖ పంచుకోవాలని ఎక్కడా కూడా పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు.సరిహద్దు అధికారుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జంగారెడ్డిగూడెం డిఎస్పీ రవీచందర్, నూజివీడు డిఎస్పీలక్ష్మయ్య, ఏలూరి ఎస్పీ మేరి ప్రశాంతి, ఖమ్మం లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు,వివిధ పోలీస్‌స్టేషన్ల సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



# పర్ణశాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు

## పర్ణశాలను సందర్శించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ అయ్యర్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధంగా ఉన్న దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా స్వామి వారి దర్శనం జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ అయ్యర్ దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంతరావుతో కలిసి పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని ఆమె సందర్శించారు. ఆమె వెంట జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్, భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ అయ్యర్, కమీషనర్ హనుమంతరావులకు స్వాగతం పలికారు. పర్ణశాల దేవాలయంలోని ఆలయ అధికారులు, అర్చకులు, ఆలయ మర్యాదలతో వారిని దేవాలయంలోనికి తోడ్కొని వెళ్ళారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని సందర్శించారు. ఆలయ విశిష్టతను పర్ణశాల చరిత్రను ప్రాశస్త్యాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ .. పర్ణశాల చరిత్ర భక్తులకు తెలిసే విధంగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్ బాషల్లో ప్రత్యేకమైన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. పర్ణశాలకు నిత్యం ఎంతమంది భక్తులు వస్తారు... సెలవు దినాల్లో ఎంతమంది వస్తారని ఆరా తీసారు. శని, ఆదివారాలలో భక్తులకు ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నట్లు ఆలయ అధికారులు ఆమె దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఆలయం చుట్టుపక్కల భక్తులు నడిచే మార్గంలో ప్రత్యేకంగా మ్యాట్‌ను వేయించాలని ప్రాంగణంలో ఉన్న షాపులను పర్మినెంట్‌గా నిర్మించాలని ఆమె ఆదేశించారు. అలాగే పర్ణశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాద పథకం కార్యక్రమంలో టూరిజం శాఖ నిర్వహిస్తున్న భవన నిర్మాణాలకు వేరే ప్రదేశాన్ని చూడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ ఎస్ఈ సరిత, డీఈ రామకృష్ణ, సీతమ్మసాగర్ డీఈ రాంబాబు, ఆర్డీవో దామోదర్‌రావు, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీవో ముత్యాలరావు, ఆర్ఐ ఆదినారాయణ,లక్ష్మయ్య, ఆలయ సిబ్బంది, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సులోచన తదితరులు పాల్గొన్నారు.





## నూతన ఆలయంలో అమ్మవార్ల ఆలయ ప్రతిష్టా మహోత్సవ వేడుక

కార్పొరేషన్, మార్చి29, ప్రభాతవార్త:-



నగరంలోని కైకొండాయిగూడెం ఏరియాలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీశ్రీశ్రీ అంకమ్మ,శ్రీ మహాలక్ష్మమ్మ,శ్రీ మద్దిరావమ్మ,ముత్యాలమ్మ అమ్మవార్లు,నాగేంద్రస్వామి వార్ల పున:ప్రతిష్టా మహోత్సవం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బ్రహ్మశ్రీ బాదంపూడి రామలింగేశ్వరశర్మ పూజ కార్యక్రమాలను నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై గణపతి పూజ, పుణ్యాహవాచనము ,పంచగవ్యారాధన, వాస్తుపూజ, వాస్తుహోమము, క్షీరాభిషేకము,విశేష హోమములు, నవగ్రహ హోమములు పాల్గొన్నారు.అనంతరం విగ్రహాలకు మేయర్ చేతుల మీదుగా క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 4వడివిజన్ కార్పొరేటర్ దండ జ్యోతిరెడ్డి,6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,1వ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్,ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లతో ఆత్మీయ సమావేశము

కార్పొరేషన్, మార్చి29, ప్రభాతవార్త:-

డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గారి నివాసంలో తెలంగాణ గౌడ సంఘ నాయకులు, ఖమ్మంలోని ప్రముఖ డాక్టర్లు,గోపా సంఘ నాయకులతో గురువారం సాయంత్రం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ రాజశేఖర్‌గౌడ్, డాక్టర్ సురేంద్రగౌడ్, డాక్టర్ రాంప్రసాద్‌గౌడ్, డాక్టర్ వినయ్‌కుమార్ గౌడ్, డాక్టర్ మధువర్మగౌడ్, వీరితో పాటు ఖమ్మంజిల్లా తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు కత్తి నెహ్రుగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపేట వెంకటేశ్వర్లుగౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు గుడిద శ్రీనివాస్‌గౌడ్, తోడేటి దుర్గా ప్రసాద్‌గౌడ్, ఖమ్మం రూరల్ మండలం గౌడ సంఘం నాయకులు వాసుగౌడ్, బల్లేపల్లి గౌడ సంఘం నాయకులు నాగేశ్వరరావు గౌడ్, సంపేట నరేష్‌గౌడ్, అబ్బగాని కృష్ణగౌడ్, ఉపేందర్‌గౌడ్ పాల్గొని గౌడ సంఘీయులను సమైక్యంగా ఉంచడానికి సంఘాలను యూనిటీగా ఉండేటట్లుగా దిశా నిర్దేశం చేయుటకు చేపట్టబోయే కార్యక్రమాలు ప్రతి నెల,గౌడ సంఘ కార్యక్రమాలు ఉండే విధంగా,గౌడ సంఘీయులను అందరిని కలుపుకొని సంఘాన్ని పటిష్ఠ పర్చాలని తెలిపారు.అనంతరం సమావేశంలో పాల్గొని తమ అమూల్యమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.అనంతరం డాక్టర్లు అందరూ కలిసి గౌడ సంఘ నాయకులను సన్మానించనైనది.అలాగే గౌడ సంఘ నాయకులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు దంపతులను శాలువాతో సన్మానించనైనది.

## గోర్ ధర్మాన్ని పటిష్ట పరచాలి

ఖమ్మం కల్చరల్,మార్చి29, ప్రభాతవార్త:-

నగరంలో ఎల్‌హెచ్‌పిఎస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సిఖోసిఖావో కార్యక్రమం రవీందర్‌నాయక్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జైసింగ్ రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో గోర్ ధర్మము ఉనికి,మన పాత్ర, భారత రాజ్యాంగం అమలు తీరు తెన్నులు గోర్ జాతి సాధించిన ప్రగతి, వ్యక్తులుగా శక్తులుగా జాతి అభివృద్ధికి చేయాల్సిన కృషి అనే అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎల్ఎస్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రునాయక్ ప్రవేశపెట్టిన సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించారు.భారతదేశంలో 20కోట్ల మంది జనం మాట్లాడే గోర్‌బోలిని రాజా్యంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు గోర్‌జనాభా ప్రాతిపాదికన నిధులు కేటాయించాలన్నారు.గోర్ జాతి ఐక్యత కోసం తండాలలో,గూడాలలో,పట్టణాల్లో గోర్ ధర్మాన్ని పటిష్ట పర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో లచ్చిరాం నాయక్, కృష్ణనాయక్, ఉపేందర్ నాయక్, రవీంద్రనాయక్, బట్టురాజశేఖర్, ఉపేంద్రబాయి, మామిడాల ఝాన్సీ ,కృష్ణవేణి,లక్ష్మి, ఉష,శివనాయక్, లాలు నాయక్, కోటేష్‌నాయక్, నాగరాజు, రామకృష్ణ, వీరన్ననాయక్, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు త్యాగానికి నిదర్శనం గుడ్‌ఫ్రైడే

ఖమ్మంకల్చరల్, మార్చి29, ప్రభాతవార్త:-



క్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా జరుపుకునే గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదర సోదరీమణులుందరూ ఘనంగా జరుపుకున్నారు.ఉమ్మడి ఖమ్మంజిల్లాలో గుడ్‌ఫ్రైడేని ఘనంగా జరుపుకున్నారు.చర్చిల్లో ప్రార్ధనకు వెళ్లి ఏసుప్రభు త్యాగాలను గుర్తు చేసుకున్నారు.మానవాళి కోసం కరుణామయుని మహాత్యాగమే గుడ్‌ఫ్రైడే జీసస్ జీవితమే మానవాళికి గొప్ప సందేశం ఏసుప్రభువును శిలువ వేసిన గుడ్‌ఫ్రైడే రోజు ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.ఈ రెండు మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు, మానవాళిపట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకామంతటి సహనం, అవధులు లేని త్యాగం ఇవన్నీ తన జీవితం,బోధనలు ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలు గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఘనంగా సిల్వమార్గం నిర్వహించారు.ఫాదర్ అంటోని, ఫాదర్ మనోహర్‌ల ఆధ్వర్యంలో ఖమ్మం కైకొండాయిగూడెం సంఘస్తులు శిలువ మార్గాన్ని ఘనంగా నిర్వహించారు.ఏసుప్రభును ఆనాడు కల్వరి కొండకు సిల్వ చేయించుకుంటూ తీసుకెళ్లిన విధంగా మీరు సిల్వ శ్రమలను గుర్తుంచుకుంటూ ఏసుప్రభుని వేషదారణలో రోడ్డు వెంట నడిచారు.కైకొండాయిగూడెం స్టేజి నుండి సిఎస్ఐ చర్చి వద్ద నుండి బల్లేపల్లి ఆరోగ్యమాత చర్చి వరకు క్రమపద్ధతిలో వచ్చినారు. ఈ కార్యక్రమంలో పసలపూడి రమేష్, కొమరపల్లి జోసెఫ్, జి.చిరంజీవి, జి.బాలశౌర్య,జి.కృష్ణారావు, లేలేశ్వర్రావు, సురేష్, విచారణ పరధిలోనే బల్లేపల్లి పాండురంగాపురం, ఖానాపురం,కైకొండాయిగూడెం సంఘస్తులు పాల్గొన్నారు.

## తుంబూరు దయాకర్ రెడ్డిని కలిసిన ఎంపిజే బృందం

ఖమ్మం, మార్చి29, ప్రభాతవార్త:-



నగరంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం, తన సభ్యులతో కలిసి మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి ఎంపిజే పరిచయ పుస్తకమును అందించారు.ఆదివారం జేఐహెచ్ కార్యాలయంలో జరిగే ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిధిగా దయాకర్‌రెడ్డిని ఆహ్వానించటం జరిగింది దానికి వారు సానుకూలంగా స్పందించారని అధ్యక్షులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా కోశాధికారి ఎండి హకీమ్, సభ్యులు అశ్రీన్, అహ్మద్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపన్ను వడ్డీ రాయితీ రెండురోజులే గడువు

కార్పొరేషన్, మార్చి29, ప్రభాతవార్త:-

ఇంటిపన్ను వడ్డీ రాయితీ ఇంకా రెండు రోజులే గడువు ఉందని ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటిపన్ను కట్టాల్సిన వాళ్లు ఉంటే ఈ రెండు రోజులు ఉదయం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు బిల్ కలెక్టర్ మీ ఏరియా కౌంటర్ల వద్ద అందుబాటులో ఉంటారన్నారు.అంతే కాక ఇంకా ఎవరైనా కట్టాలి అనుకుంటే ఖమ్మంనగర పాలక సంస్థ కార్యాలయంలో కౌంటర్ వద్ద కూడా ఇంటి పన్నులు చెల్లించవచ్చునన్నారు.కావున ఈ సదవకాశాన్ని ఖమ్మం ప్రజలు ఉపయోగించుకొని ఇంటి పన్నులు చెల్లించగలరు.

## పువ్వాడనగర్‌లో ప్రభుత్వ భూకబ్జాలు కూల్చివేత

### అక్రమించిన, విక్రయించినా చర్యలు

### పంచాయితీ పరిధిలో 12కట్టడాలు గుర్తింపు

### పాక్షిక కట్టడాలపై అనుమతి నిరాకరణ

### తహాశీల్దార్ ఆధ్వర్యంలో ధ్వంసం

రఘునాథపాలెం, మార్చి29, ప్రభాతవార్త:-



భూకబ్జాల పరంపరం కొనసాగుతూనే ఉంది.గత ప్రభుత్వంలో అధికారుల కండ్లు గప్పి పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలను గద్దల్లా తన్నుకుపోయి అందినకాడికల్లా ధృవపత్రాలు సృష్టించి క్రయ విక్రయాలు చేసిన ఘటనపై రెవిన్యూ పంచాయితీ శాఖలు అక్రమ కట్టడాలు కూల్చివేతపై శుక్రవారం సంఘటన ప్రదేశానికి చేరుకొని ధ్వంసం చేసిన సంఘటన ఇది.రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ పంచాయితి పరిధిలో గల ప్రభుత్వ భూమిలో తహాశీల్దార్ లూదర్ ఫ్రాన్సెస్ స్వయంగా వెళ్లి విచారణకు అనుమతించారు.ప్రభుత్వ ఆధీనంలో కలిగినటువంటి 12ఇంటి ప్లాట్లను గుర్తించారు.వీటిని అక్రమంగా నిర్మాణం చేసిన తీరుపై ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు పంచాయితి అధికారులు రెవిన్యూ శాఖ సమన్వయంతో అట్టి కట్టడాలను అక్కడిక్కడే కూల్చివేశారు.వీరితో పాటు పాక్షిక కట్టడాలను కూడా పంచాయితీల నుండి ఎటువంటి అనుమతి లేదని విచారణ తేలింది.గత కొన్నేళ్లుగా ఈ పంచాయితీలో పేదలకు చెందిన ఇంటి స్థలాలను ఓ ప్రముఖ వ్యక్తి అధికారం ముసుగులో తన పేరు మీద వ్రాయించుకొని అధిక ధరలకు విక్రయించి ప్రభుత్వాన్ని మోసం చేసిన సంఘటనల్లో రఘునాథపాలెం తహాశీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేసిన 24గంటల వ్యవదిలోనే కూల్చివేతకు శ్రీకారం చుట్టారు.సంఘటనా ప్రదేశంలో బేస్‌మెట్లు నిర్మించిన వాటిని,రేకుల షెడ్డును జెసిబిలతో కూలగొట్టారు.ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ప్లాట్లు చేసి అమ్మిన కొనుగోలు చేసిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహాశీల్దార్ హెచ్చరించారు.ఇది ఇలా ఉండగా తక్కువ ధరకు వస్తుందని ఆశపడి కొనుగోలు చేసి తాత్కలిక నిర్మాణాలు ప్రారంభించి నివశిస్తున్న రేకులషెడ్డుతో పాటు నిర్మాణంలో ఉన్న బేస్‌మెంట్లు సైతం అధికార యంత్రాంగం ధ్వంసం చేయడంతో లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు.

## డాక్టర్ జూగుంట్ల శ్రీనివాసరావుకు ఘన సన్మానం

ఖమ్మం కల్చరల్, మార్చి29, ప్రభాతవార్త:-

నగరంలోని శ్రీ జయవిలాసిని డెవలపర్స్ అండ్ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో డాక్టరేట్ ఆవార్డు గ్రహీత జుగుంట్ల శ్రీనివాసరావుకు శుక్రవారం ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా జాబిల్లిహోమ్స్ సిఎండి డాక్టర్ వై.సైదులు మాట్లాడుతూ శ్రీనివాసరావుకు డాక్టరేట్ ఆవార్డ్, తెలంగాణ ప్రభుత్వంచే దళిత రత్న,జాతీయ అంబేద్కర్ సేవారత్న ఆవార్డులు రావటం వారికి సేవా కార్యక్రమాలకు నిదర్శనమన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సిఎండి డా.కుంచపు రాంబాబు పాల్గొని అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.జూగుంట్ల శ్రీనివాసరావు డా.బాబాసాహెబ్ భావజాల ప్రచారకులుగా పనిచేస్తూ పేద విద్యార్థులపై చదువులకై ఆర్థిక సహాయం చేయటం, పేద రోగుల,ఆనాథల దీనస్థితి చూసి ఆదుకోవటం శ్రీనివాసరావు ప్రత్యేకత అన్నారు.ఈ సందర్భంగా శ్రీజయవిలాసిని డెవలపర్స్ నిర్మాణ సంస్థ ప్రైవేట్ లిమిటెడ్ అందరూ పాల్గొని తమ అనుబంధాలను గుర్తు చేసుకొని హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సీనియర్ డైరెక్టర్ అంబాల వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు రామకృష్ణారెడ్డి, రామారావు, జె.సునీల్, విజేందర్, శ్రీకాంత్,రవికుమార్, వీరబాబు,సురేష్, శిల్ప,ఉమా,శ్రీవిద్య,తదితరులు పాల్గొన్నారు.

